


RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు          తెలుగు దినపత్రిక

సంపుటి : 2   సంచిక : 10  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  బుధవారం 20 నవంబర్ 2024  పేజీలు 8  : వెల 5/-   ఒంగోలు

VOLUME : 02  ISSUE : 10 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE  Thursday 20 Novmbar 2024 PAGES : 8 PRICE : 5/-


## పొగమంచుతో కానరాని దారి



- ఒక్కదాన్నొకటి ఢీకొన్న వాహనాలు
- దిల్లీ కాలుష్యం ఎఫెక్ట్ - వర్చువల్‌గానే జడ్జీల వాదనలు
- దిల్లీలో వాయు కాలుష్యం కారణంగా న్యాయవాదులకు కీలక సూచనలు చేసిన భారత సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా
- ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో 500 దాటిన వాయు నాణ్యత సూచీ
- వర్క్ ఫ్రమ్ హోం ఇచ్చిన పలు ప్రైవేటు కంపెనీలు, కార్పోరేట్ సంస్థలు
- తదుపరి ఆదేశాల వరకు వర్క్ ఫ్రమ్ హోం కొనసాగుతుందని స్పష్టీకరణ

## టీటీడీ బోర్డు నిర్ణయాలను స్వాగతిస్తున్నాను



- టీటీడీ బోర్డు నిర్ణయాలపై కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- సంస్కరణలు ఆహ్వానించదగ్గ పరిణామం
- అన్యమత ఉద్యోగులను టీటీడీలో పనిచేయనీయకుండా ఇతర విభాగాలకు బదిలీ చేయడం మంచి నిర్ణయం
- ఇతర ఆలయాల్లో కూడా ఇదే మాదిరిగా వ్యవహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా”



## రక్షణ కల్పించండి!

- రాష్ట్రపతి వెంటనే జోక్యం చేసుకోవాలి
- అప్పుడే మణిపుర్‌లో మళ్లీ శాంతి: మల్లికార్జున ఖర్గే
- హింసాత్మక ఘటనల్లో 300 మంది ప్రాణాలు కోల్పోయారన్న ఖర్గే
- ప్రజలు తిరిగి గౌరవంగా, ప్రశాంతంగా ఇళ్లకు వెళ్లేలా చూడాలని రాష్ట్రపతికి విజ్ఞప్తి

# 2027లోపు పోలవరం పూర్తి

- జనవరి నుంచి కొత్త డయాఫ్రమ్ వాల్ పనులు
- ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తామనే ప్రచారంలో వాస్తవం లేదు
- 2026 మార్చిలోపు కొత్త డయాఫ్రమ్ వాల్ పూర్తవుతుంది
- ఏపీకి అమరావతి, పోలవరం రెండు కళ్లు
- ఏపీకి గేమ్ చేంజర్ పోలవరం ప్రాజెక్టు
- ఏపీ అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టులపై స్వల్పకాలిక చర్చ
- పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిన చంద్రబాబు
- 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తామని ధీమా
- రెండేళ్లలో రూ.12,157 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించింది



**అమరావతి**

ఏపీ అసెంబ్లీలో నేడు రాష్ట్రంలోని సాగునీటి ప్రాజె క్టులపై స్వల్ప కాలిక చర్చ జరిగింది. సీఎం చంద్రబాబు రాష్ట్రం లోని ప్రాజెక్టులపై సభ్యులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఏపీకి అమరావతి, పోలవరం రెండు కళ్లు లాంటివని అభివర్ణించారు. పోలవరం ప్రాజెక్టును రాష్ట్రానికి గేమ్ చేంజర్ అని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు కచ్చితంగా 45.72 మీటర్లు ఉంటుందని స్పష్టం చేశారు. గత జలవనరుల శాఖ మంత్రికి టీఎంసీకి, క్యూసెక్కులకు తేడా తెలియదని ఎద్దేవా చేశారు. పోలవరం గురించి అడిగితే పర్సెంటా, హాఫ్ పర్సెంటా అని హేళనగా మాట్లాడారని మండిపడ్డారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కేవలం 3.08 శాతం పనులే చేసిందని అన్నారు. 2014-19 మధ్య కాలంలో పోలవరం ప్రాజెక్టుపై రూ.16,493 కోట్లు ఖర్చు చేశామని చంద్రబాబు వెల్లడించారు. గత సర్కారు పోలవరంపై ఖర్చు చేసింది రూ.4,099 కోట్లేనని తెలిపారు. - మిగతా3లో



## చంద్రబాబు పాలనలో చేనేతకు స్వర్ణయుగమే

- విదేశాల్లోనూ చేనేత ఎగ్జిబిషన్లు
- మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్
- నేతన్నలకు అన్యాయం చేసిన జగన్
- అసెంబ్లీలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

**అమరావతి**

చంద్రబాబు నాయుడు పాలనలో చేనేతకు ఎప్పుడూ స్వర్ణయుగమేనని రాష్ట్ర చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం చేనేత పరిశ్రమ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై పలువురు సభ్యుల అడిగిన ప్రశ్నలకు మంత్రి సవిత సమాధానమిచ్చారు. చేనేత వస్త్రాల - మిగతా3లో

## 46.52 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక దోపిడీ



- ఏపీలో ఇసుక దోపిడీ.. లెక్కలు తేల్చిన సర్కార్
- జీడీ స్టీరియో డేటా, 2డీ గూగుల్ ఎర్త్ ప్రో ఇమేజెస్‌ను ఉపయోగించి ఇసుక అక్రమాలను ఏపీ ప్రభుత్వం వెలుగులోకి తీసుకువచ్చింది
- గత నాలుగేళ్లలో జరిగిన ఇసుక అక్రమాలన్నింటినీ 329 పేజీలలో సాక్ష్యాలతో సహా సుప్రీం కోర్టుకు ఏపీ ప్రభుత్వం వివరించింది

**న్యూఢిల్లీ**

ఏపీలో గత నాలుగేళ్లలో 46.52 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక దోపిడీకి గురైనట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు సుప్రీంకోర్టుకు ప్రభుత్వం అఫిడవిట్‌ను సమర్పించింది. గూగుల్ ఎర్త్ ప్రో ఇమేజెస్ ద్వారా ఇసుక దోపిడీని ప్రభుత్వం అంచనా వేసింది. 13 ఎఫ్ఐఆర్‌లను ఏపీ ప్రభుత్వం నమోదు చేసింది. గత నాలుగేళ్లలో 465.36 హెక్టార్లలో 46.52 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అక్రమ తవ్వకాలు జరిగాయని... దాదాపు 63 కేసుల్లో వివిధ సంస్థలకు ప్రభుత్వం షోకాజు నోటీసులు జారీ చేసినట్లు పేర్కొంది. ఇసుక అక్రమ తవ్వకాలపై గతంలో జేపీ వెంచర్స్‌కు వ్యతిరేకంగా గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. జేపీ వెంచర్స్‌కు దాదాపు రూ. 18 కోట్ల జరిమానాను గ్రీన్ - మిగతా3లో



## వివేకా హత్య కేసులో అవినాష్‌రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు

- అవినాష్ బెయిల్ రద్దు చేయాలని సునీత వేసిన పిటిషన్‌పై విచారణ
- కేసు దర్యాప్తులో అవినాష్‌రెడ్డి కీలకమైన వ్యక్తి అన్న సిద్ధార్థలూథ్రా
- సునీత, రాంసింగ్, రాజశేఖరరెడ్డి పిటిషన్లపై విచారణ:

**అమరావతి**

వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో వైఎస్సార్సీపీ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి కొడుకు చైతన్యరెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని వివేకా కుమార్తె సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. సునీత తరఫున వాదనలు విని పించిన - మిగతా3లో

# వాటర్ గ్రిడ్ తరహాలో డంపింగ్ యార్డులు

- గ్రామాల్లో డంపింగ్ యార్డులపై శాసనమండలిలో చర్చ
- సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్
- పంచాయతీల ద్వారా మోటివేషన్
- మండలిలో తొలిసారి మాట్లాడిన పవన్ కల్యాణ్
- 101 గ్రామ పంచాయతీల్లో చెత్తతో రూ.2600 కోట్లు ఆదాయం సమకూరింది.
- పంచాయితీల్లో డంపింగ్ యార్డ్‌ల నిర్వహణ అవసరాన్ని గుర్తించాం
- డంపింగ్ యార్డ్‌లో నిర్వహణ అందరి బాధ్యత



**అమరావతి**

ఏపీ శాసనమండలిలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తొలిసారిగా మాట్లాడారు. రాష్ట్రంలోని పంచాయితీల్లో డంపింగ్ యార్డుల ఏర్పాటుపై మండలిలో చర్చ జరిగింది. ఈ విషయంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమాధానంగా మాట్లాడుతూ... పంచాయితీల్లో డంపింగ్ యార్డ్‌ల నిర్వహణ అవసరాన్ని గుర్తించినట్లు తెలిపారు. డంపింగ్ యార్డ్‌లో నిర్వహణ అందరి బాధ్యత అని తెలిపారు. స్కూల్స్ ఏర్పాటు చేయడానికే సెంటు భూమి లేని పంచాయితీలు ఉన్నాయని అన్నారు. ఈ నేపథ్యంలోనే 10,15 పంచాయితీలు కలిపి ఒక డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేస్తున్నామని అన్నారు. వాటర్ గ్రిడ్ తరహాలోనే చెత్త సమస్య పరిష్కారం కోసం - మిగతా3లో



## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

- ఈ నెల 21 నాటికి దక్షిణ అండమాన్ సముద్రాన్ని ఆనుకుని ఆవర్తనం
- నవంబరు 23న అల్పపీడనం ఏర్పడుతుందన్న ఏపీఎస్డీఎంఏ
- ఆ తర్వాత 48 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం
- ఏపీలో మోస్తరు నుంచి భారీ వర్షాలు
- రైతులు ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలన్న ఏపీఎస్డీఎంఏ


# 2027లోపు పోలవరం పూర్తి

-మొదటిపేజీ తరువాయి

ఏపీకి జీవనాడి వంటి పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిందని, రెండేళ్లలో రూ.12,157 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించిందని చంద్రబాబు పేర్కొన్నారు. జనవరి నుంచి కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం ప్రారంభమవుతుందని చెప్పారు. డయాఫ్రం వాల్ నిర్మాణం 2026 మార్చి లోపు పూర్తవుతుందని అన్నారు. 2027 లోపు పోలవరం పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 2027లోగా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తామనే ప్రచారంలో వాస్తవం లేదని చంద్రబాబు తేల్చిచెప్పారు. నిధుల విడుదల విషయంలో కేంద్రం కూడా సుముఖంగా ఉందని, నిపుణులు, సాంకేతిక సిబ్బంది సూచనలు, సలహాలతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. 2026 మార్చిలోపు కొత్త డయాఫ్రమ్ వాల్ పూర్తవుతుందని తెలిపారు. జనవరి నుంచి కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం ప్రారంభమవుతుందని అన్నారు. శాసనసభలో జలవనరులపై జరిగిన చర్చలో పాల్గొన్న చంద్రబాబు, 2014 నుంచి 2019 మధ్య పోలవరం ప్రాజెక్టు కోసం చేసిన కృషిని వివరించారు. అదే సమయంలో 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీపీ సర్కార్ చేసిన విధ్వంసాన్ని ఆధారాలతో సహా వివరించారు.

**28 సార్లు పోలవరం ప్రాజెక్టును సందర్శించా**

రాష్ట్రానికి పోలవరం జీవనాడి, వెన్నెముక అని సీఎం చంద్రబాబు అన్నారు. పోలవరం పూర్తయితే కరవుకు చెక్ పెట్టవచ్చని, ఏపీకి అమరావతి, పోలవరాన్ని రెండు కళ్లుగా భావించానని స్పష్టం చేశారు. పోలవరం ద్వారా నదుల అను సంధానానికి సంకల్పించామన్న సీఎం, ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారని అన్నారు. పోలవరం నిర్మాణం ఆలస్యం అవుతుందని పట్టిసీమ ద్వారా రైతులకు నీళ్లు ఇవ్వాలనుకున్నామని అన్నారు. పట్టిసీమ ప్రాజెక్టును ఏడాదిలోపు



పూర్తిచేసి, రాయలసీమకు నీళ్లిచ్చామని గుర్తు చేశారు.

**టీడీపీ కొనసాగి ఉంటే పోలవరం పూర్తయ్యేది**

పోలవరం ప్రాజెక్టు జాప్యం కాకూడదనే నిర్మాణ బాధ్యతలు చేపట్టామని, గత ప్రభుత్వంలోని ఇరిగేషన్ మంత్రికి డయాఫ్రమ్ వాల్ అంటే ఏంటో తెలియదని ఎద్దేవా చేశారు. 2014-19 మధ్యలో 72 శాతం పోలవరం పనులు పూర్తి చేశామని, 28 సార్లు పోలవరం ప్రాజెక్టును ప్రత్యక్షంగా సందర్శించానని గుర్తు చేశారు. 80 సార్లకుపైగా పోలవరంపై వర్చువల్‌గా సమీక్ష చేశానని, టీడీపీ ప్రభుత్వం కొనసాగి ఉంటే ఇప్పటికే పోలవరం పూర్తయ్యేదని అభిప్రాయపడ్డారు.

దుర్మార్గ ఆలోచనలు రాష్ట్రానికి శాపంగా మారాయి

మాపై కక్షతో గతం ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును ఆపేస్తున్నట్లు ప్రకటించిందని అన్నారు. మూర?త్వం, చేతకానితనం వల్ల గత ప్రభుత్వం ప్రాజెక్టు పనులు ఆపేసిందని, 2014-19 మధ్య తాము పడిన కష్టం, వైఎస్సార్సీపీ వల్ల నాశనమైందని మండిపడ్డారు. టీడీపీ హయాంలో ఒకే రోజులో 32 వేల క్యూబిక్ మీటర్లకు పైగా కాంక్రీట్ పనులు చేశామని అన్నారు. గతంలో 414 రోజుల్లోనే పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తిచేశామని గుర్తు చేశారు.

పర్సెంటా, అర పర్సెంటా అని అవహేళన చేశారు: తొందరపాటు తగదని కేంద్రసంస్థ చెప్పినా గత ప్రభుత్వం వినలేదని అన్నారు. పోలవరాన్ని సరిగా పర్యవేక్షించకపోవడంతో డయాఫ్రమ్ వాల్ దెబ్బతిందని, ఒక వ్యక్తి దుర్మార్గ ఆలోచనలు రాష్ట్రానికి శాపంగా మారాయని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల రాష్ట్రానికి రూ.వేలకోట్లు నష్టం వాటిల్లిందని, కేవలం 3.08 శాతమే పోలవరం పనులు చేసిందని తెలిపారు. పోలవరం గురించి అడిగితే పర్సెంటా అర పర్సెంటా అని అవహేళన చేశారన్నారు. గత ఇరిగేషన్ మంత్రికి టీఎంసీకి, క్యూసెక్కులకు తేడా తెలియదని ఎద్దేవా చేశారు.

**పోలవరం కట్టాలనే ఆలోచన ఇప్పటిది కాదు**

నీటిసంరక్షణకు అందరూ చర్యలు తీసుకుందామన్న సీఎం, సాగునీటి సంరక్షణపై సభ్యులంతా అవగాహన పెంచుకోవాలని సూచించారు. గోదావరి జిల్లాల్లో ఆక్వా కల్చర్ వల్ల నీరు కలుషితం అవుతున్నాయని, తాగు, సాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. పోలవరం కట్టాలనే ఆలోచన ఇప్పటిది కాదని, 1981లో ప్రాజెక్టుకు అంజయ్య పునాది వేశారని గుర్తు చేశారు. రాయలసీమలో ఎక్కడ చూసిన టీడీపీ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులే దర్శనమిస్తున్నాయని వ్యాఖ్యానించారు. జనవరి నుంచి కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం: పోలవరం ప్రాజెక్టు ఎత్తు కచ్చితంగా 45.72 మీటర్లు ఉంటుందని స్పష్టం చేశారు. 2014-19 మధ్యలో పోలవరంపై రూ.16,493 కోట్లు చేశామన్న సీఎం చంద్రబాబు, గత ప్రభుత్వం పోలవరంపై కేవలం రూ.4,099 కోట్లే ఖర్చు చేసిందని తెలిపారు. పోలవరానికి రెండేళ్లలో రూ.12,157 కోట్లు ఇచ్చేందుకు కేంద్రం ఆమోదించిందని, జనవరి నుంచి కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం ప్రారంభిస్తామని అన్నారు. ఉత్తరాంధ్ర సుజల-స్రవంతి కోసం స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిత్యం శ్రమించారని కొనియాడారు. సుజల-స్రవంతి ప్రాజెక్టులో గత ప్రభుత్వం తట్ట మట్టి కూడా తీయలేదని సీఎం విమర్శించారు. త్వరలో సుజల-స్రవంతి ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

# వాటర్ గ్రిడ్ తరహాలో డంపింగ్ యార్డులు ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

పది, పన్నెండు గ్రామాలకు కలిపి ఒక చెత్త డంపిగ్ యార్డ్ ఏర్పాటు చేస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు. గ్రామాల్లో డంపింగ్ యార్డుల ఏర్పాటుపై శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు పవన్ సమాధానమిచ్చారు. చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాలను సమర్థంగా నిర్వహించేలా ఆదేశాలిచ్చినట్లు వెల్లడించారు.

గ్రామాలను స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉంచేందుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపిన ఆయన, అవకాశం ఉన్న గ్రామాల్లో డంపింగ్ యార్డులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చాలా గ్రామాల్లో డంపింగ్ యార్డులకు స్థలాలు లభ్యం కావడం లేదన్న పవన్ కల్యాణ్, దీని నివారణకు మల్టీ గ్రిడ్ వాటర్ స్కీం తరహాలో మండల హెడ్ ??క్వార్టర్స్?లో డంపింగ్ యార్డులు పెట్టే యోచన చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే డంపింగ్ యార్డ్‌ల ఏర్పాటు, నిర్వహణపై ఒక విధానం తీసుకొస్తామని స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వంలో పంచాయతీ భవనాలు, ఇతర కార్యాలయలకు రంగులు వేయడానికి అయిన ఖర్చుపై పవన్ కల్యాణ్ సమాధానం ఇచ్చారు. పంచాయతీల్లో సచివాలయ భవనాలకు రంగులు వేయడానికి రూ.101 కోట్లు ఖర్చు అయిందని చెప్పారు. ఇందులో రంగులు వేయడానికి రూ.49 కోట్లు అయ్యాయని అన్నారు.వాటిని తొలగించి తిరిగి రంగులు వేయడానికి రూ.52 కోట్లకు పైగా ఖర్చు అయిందని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

10-12 గ్రామాలకు కామన్‌గా డంపింగ్ యార్డు పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో పూర్తి కార్యాచరణను ప్రకటిస్తామని శాసన మండలిలో సభ్యలు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. గ్రామాల్లో పంచాయతీ ఆధ్వర్యంలో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు నిర్వహణకు 15వ ఫైనాన్స్ నుంచి నిధులు ఇచ్చినట్లు పవన్ తెలిపారు. చెత్త



నుంచి సంపద సృష్టి కేంద్రాలు సమర్థంగా నిర్వహించాలని ఆదేశించినట్లు తెలిపారు.

గ్రామాలు స్వచ్ఛంగా శుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యతని, ఈ దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 2019-24 లో గ్రామ సచివాలయాలకు రంగులు వేసేందుకే 101.81 కోట్లు ఖర్చు పెట్టారని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 49.8 కోట్లు పెయింటింగ్?లు వేసేందుకు, 52.73 కోట్లు పెయింట్లు తొలగించేందుకు ఖర్చు చేసినట్లు తెలిపారు. కేవలం పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని కార్యాలయాలకు మాత్రమే అయిన ఖర్చుని, మిగిలిన కార్యాలయాలకు అయిన ఖర్చును సంబంధిత శాఖలు తెలియజేస్తాయన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు పార్టీల రంగులను తొలగించి నిర్దేశిత రంగులను వేయడం జరిగిందన్నారు.

**పంచాయతీల ద్వారా మోటివేషన్**

"పంచాయతీల ద్వారా మోటివేషన్ తీసుకువస్తాం. 101 గ్రామ పంచాయతీల్లో చెత్తతో రూ.2600 కోట్లు ఆదాయం సమకూరింది. రెండున్నర లక్షల మందికి ఉపాధి అవకాశాలు వచ్చాయి. స్వచ్ఛాంధ్ర ద్వారా దీనిని ప్రజల్లోకి తీసుకెళ్తాం. ప్రజలంతా దీనిపై అవగాహన పెంచుకోవాలి. చెత్త ద్వారా వచ్చే సంపదను ఆయా కార్మికులకు కేటాయిస్తాం. బ్లీచింగ్ పౌడర్‌కే పంచాయతీల్లో డబ్బులు లేని పరిస్థితి. పంచాయతీకి నిధులు సమకూర్చే సవాల్‌ను స్వీకరించి ముందుకు సాగుతాం. గ్రామాల్లో రోడ్డు వెంట కొబ్బరి చెట్లు పెంచడం ద్వారా కొంత ఆదాయం సమకూర్చుకుంటాం. పంచాయతీలను అనేక కారణాలతో నిర్వీర్యం చేశారు. సమూలంగా ప్రక్షాళన జరగాలి. స్వయం సమృద్ధిగా పంచాయతీలు ఎదగాలి. అల్లావుద్దీన్ అద్భుత దీపంలా అన్ని పరిష్కారాలు ఒకేసారి అయిపోవు. ఈ ప్రాజెక్టును ముందు అమలు చేసి.. ఫలితాల చూసి.. అన్నిచోట్ల అమలు చేస్తాం. దీనికి కమ్మిట్మెంట్ ఉండే లీడర్ షిప్ ఉంటేనే ఇది సాధ్యం. పిఠాపురం లో 54 పంచాయతీ ల్లో మేము చేసేది చేయగా.. ఎన్ఆర్ఐలు ముందుకు వస్తే వారి సాయం తీసుకుంటాం" అని పవన్ పేర్కొన్నారు.

**ఆయన ఇప్పుడు సర్వీసులో లేరు..**

"సర్వీస్ అంటే ఎవరూ రారు.. చెత్తతో సంపద వస్తుంది అంటేనే ముందుకు వస్తారు. అన్ని అనర్థాలకు ఒకే ఐఏయస్ కారణం. ఏ సమీక్ష చేసినా... ఆయనే మూల కారణం అంటున్నారు. ఆయన ఇప్పుడు సర్వీసులో లేరు. ఎవరిని బాధ్యులను చేయాలి, నిధులు ఎలా రికవరీ చేయాలి? కేవలం కేసులు పెట్టి చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. గత ప్రభుత్వం పంచాయతీలకు రాష్ట్ర వాటా ఇవ్వలేదు. కేంద్రం కూడా నమ్మకం పోయి నిధులు ఆపేసింది. 70o30 నిధులు ఇస్తే పని అయ్యేది.. అది జరగలేదు. రకరకాల పేర్లు చెప్పి నిధులు మొత్తం మళ్లించారు. ముందు ఖర్చు పెట్టండి, తరువాత బిల్లు ఇస్తాం అని నమ్మబలికారు. డబ్బులు వచ్చినా.. రోడ్లు వేసిన కాంట్రాక్టర్‌లకు గత ప్రభుత్వం ఇవ్వలేదు. అన్ని వ్యవస్థ ల్లో, పథకాల్లో ఇటువంటి ఛాలెంజ్‌లు ఉన్నాయి. వీటిని పెట్టుకుని వెంటనే అన్నీ చేయాలంటే మాకు సాధ్యం కాదు కదా" అని పవన్ పేర్కొన్నారు.

# వివేకా హత్య కేసులో అవినాష్‌రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు

-మొదటిపేజీ తరువాయి

న్యాయవాది సిద్దార్ధలూథ్రా, ఈ వ్యవహారం లో అప్రూవర్‌గా మారిన వ్యక్తిని శివశంకర్‌రెడ్డి కొడుకు జైలుకు వెళ్లి బెదిరించారని ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. ఒక ప్రైవేటు డాక్టర్‌గా ఉన్న వ్యక్తి జైలుకు వెళ్లి సాక్షులను ప్రభావితం చేయడానికి ప్రయత్నించారని సునీత న్యాయవాది సిద్దార్ధలూథ్రా పేర్కొన్నారు. దీనిపై స్పందించిన సీజేఐ, వెళ్లిన డాక్టర్ రెగ్యులర్‌గా వెళ్లే వారా? కాదా? అని ప్రశ్నించారు.

జైలు నిబంధనలకు విరుద్ధంగా డాక్టర్ చైతన్య వెళ్లారని, డా.చైతన్య రెగ్యులర్‌గా వైద్య పరీక్షలు నిర్వహించే వైద్యుడు కాదని కోర్టుకు స్పష్టం చేశారు. ఈ కేసులో డాక్టర్ చైతన్య, రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రతివాదులుగా చేర్చాలని సుప్రీంకోర్టుకు సిద్ధార్థలూథ్రా విజ్ఞప్తి చేశారు. వివేకా హత్య కేసులో 8వ నిందితుడిగా అవినాష్ రెడ్డి ఉన్నారని, కేసు దర్యాప్తులో కీలకమైన వ్యక్తి అని లూథ్రా వాదించారు. దీంతో ఇరువురిని ప్రతివాదులుగా చేర్చడానికి సీజేఐ ధర్మాసనం అంగీకరించింది. దీనిపై విచారణను మార్చి 3వ తేదీ నుంచి ప్రారంభం అయ్యే వారానికి వాయిదా వేస్తున్నట్లు పేర్కొంది.


సునీత, రాంసింగ్, రాజశేఖరరెడ్డి పిటిషన్లపై విచారణ: మరోవైపు వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సునీతా రెడ్డి, సీబీఐ అధికారి రాంసింగ్, నర్రెడ్డి రాజశేఖరరెడ్డిలు దాఖలు చేసిన పిటిషన్లపైనా సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. తమపై నమోదు చేసిన కేసులను క్వాష్ చేయాలని ఈ ముగ్గురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంలో గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టులో సవాలు చేశారు. విచారణ సందర్భంగా వివేకా హత్య కేసులో జరిగిన



పరిణామాలను సునీత తరపు న్యాయవాది సిద్ధార్థలూథ్రా సుప్రీంకోర్టుకు వివరించారు. దర్యాప్తు అధికారిపై ప్రైవేటు కంప్లైంట్ ద్వారా విచారణ పురోగతిని అడ్డుకున్నారని వివరించారు. హత్య కేసును రూపు మాపాలని ప్రయత్నం చేశారని, ఆ తర్వాత రక్తపు వాంతులని ప్రచారం చేశారని లూథ్రా వాదించారు. కోర్టు ఆదేశాలతో కేసు దర్యాప్తు సాగుతోందని, ఆ పరిణామలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని లేనిపోని ఆరోపణలతో ప్రైవేటు ఫిర్యాదు చేశారని కోర్టుకు చెప్పారు. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం, తదుపరి విచారణను వచ్చే ఏడాది ఫిబ్రవరి 24కి వాయిదా వేసింది.

## చంద్రబాబు పాలనలో చేనేతకు స్వర్ణయుగమే

-మొదటిపేజీ తరువాయి



అమ్మకాలు పెంచుతూ, నేతన్నలకు 365 రోజులు ఉపాధి కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చేనేత వస్త్రాల మార్కెటింగ్ కల్పించడంలో భాగంగా ఇతర రాష్ట్రాలతో పాటు విదేశాల్లోనూ చేనేత ఎగ్జిబిషన్లు నిర్వహించనున్నామన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాలతో పాటు చేనేత రంగం కూడా పూర్తిగా నిర్వీర్యమైపోయిందన్నారు. చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించకపోవడంతో పాటు నేతన్న సంక్షేమాన్ని గాలికి వదిలేశారన్నారు. దీంతో ఎందరో చేనేత కార్మికులు బలవర్మరణాలకు పాల్పడ్డారన్నారు. రోజు రోజుకూ పెరిగిపోతున్న పెట్టుబడుల వ్యయం, అమ్మకాల్లేక చేనేత వస్త్రాలు గుట్టగుట్టలుగా పేరుకపోవడంతో పాటు చేసిన అప్పులుతీర్చలేక నేతలన్న ఆత్మహత్యలకు పాల్పడరాన్నారు. యువగళం పాదయాత్రలో లోకేశ్, బస్సు యాత్ర చేపట్టిన సీఎం చంద్రబాబు నేతన్నల కష్టాలను స్వయంగా చూశారన్నారు. ఆనాడే నేతన్నలను ఆదుకుంటామని, గౌరవప్రదమైన జీవనం కొనసాగించేలా ఉపాధి కల్పిస్తామని భరోసా ఇచ్చారు. 2014లో రాష్ట్రం విడిపోయి అప్పుల్లో ఉన్నా నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేనేత పరిశ్రమకు ఎంతో ప్రాధాన్యమిచ్చారని మంత్రి సవిత వెల్లడించారు. చేనేత రంగ అభివద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. పావలా వడ్డీతో వడ్డీపై రాయితీ ఇచ్చామన్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలకు ఆప్కో ద్వారా 20 నుంచి 30 శాతం ప్రత్యేక రిబేట్ ఇచ్చామన్నారు. త్రిఫ్ట్ పథకంతో నూలు, రంగుల, రసాయినా కొనుగోలుపై 40 శాతం అందజేశామన్నారు. చేనేత సహకార రంగాలకు మార్కెటింగ్ ప్రోత్సాహం కూడా అందించామన్నారు. పవర్ లూమ్ యూనిట్లకు 50 శాతం టారిఫ్ రాయితీ అందించామన్నారు. 2019 తరవాత వచ్చిన జగన్...నేతన్నలకు తీవ్ర మోసం చేశాడన్నారు. నా నేతన్నలు... నా బడుగు బలహీన వర్గాలు.. అని చెప్పి వారిచేత ఓట్లేసుకుని రోడ్డునపడేసి...ప్యాలెస్ లు, బంగ్లాలు కట్టుకున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. 2014%-%19లో తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నీ జగన్ నిలపేశాడన్నారు. నేతన్న నేస్తం పథకం కింద కేవలం వైసీపీ కార్యకర్తలకు మాత్రమే బటన్ నొక్కి సాయం చేశాడన్నారు. పోగును వస్త్రంగా మార్చి అమందని మానాన్ని కాపాడుతున్న అర్హులైన నేతన్నలకు మాత్రం జగన్ తీవ్ర అన్యాయం చేశాడని మంత్రి సవిత మండిపడ్డారు. యువగళం పాదయాత్రలో యువ నాయకుడు, మంత్రి నారా లోకేశ్ స్వయంగా నేతన్న కష్టాలు చూసి చలించిపోయారు. తీవ్ర కష్టాల్లో ఉన్న నేతన్నలకు ఆదుకోవాలన్న సదుద్దేశంతో మంగళగిరిలో వీవర్ శాల ను ఏర్పాటు చేశారన్నారు. ఆ వీవర్ శాల ద్వారా నేతన్నలకు 365 రోజులూ పని కల్పిస్తున్నారన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాటి నుంచి నేతన్నలకు ఆదుకునేలా సంక్షేమ పథకాలు, అభివద్ధి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన అన్ని హామీలను నెరవేర్చుతూ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. చేనేత కార్మికులకు 50 ఏళ్లకే రూ.4 వేల చొప్పున వద్ధాప్యపు పెన్షన్లు అందజేస్తున్నాన్నారు. త్రిఫ్ట్ ఫండ్, వీవర్స్ ముద్ర పథకాలు అమలు చేస్తున్నామన్నారు. పవర్ లూమ్ యూనిట్లకు 50 శాతం రాయితీ అందిస్తున్నామన్నారు. నేతన్నల అభివద్ధికి సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు అమలు చేయబోతున్నామని తెలిపారు.

**రాష్ట్రంలో 2 వీవర్ శాలల ఏర్పాటు**

ప్రస్తుత ట్రెండ్ కు తగ్గట్లు నేతన్నలకు నూతన డిజైన్లపై శిక్షణిచ్చి చేనేత ఉత్పత్తులకు విక్రయాలు పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ(ఎన్ఐఎఫ్టీ) ఏర్పాటు చేయబోతున్నామన్నారు. చేనేత వస్త్రాలపై 5 శాతం మేర జీఎస్టీ రియింబెర్స్ మెంట్ ఇవ్వబోతున్నామని తెలిపారు. కొత్తగా 10 క్లస్టర్లు ఏర్పాటు చేయనున్నామని, ఆదిత్య బిర్లా గ్రూప్ సహకారంతో 4,5 జిల్లాల్లో క్లస్టర్లు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. మంగళగిరిలో మంత్రి నారా లోకేశ్ ఏర్పాటు చేసిన వీవర్ శాల మాదిరిగా...రెండు వీవర్ శాలలు ఏర్పాటు చేయడానికి విజయనగరం, కర్నూలు ఎంపీలు ముందుకొచ్చారని, ఇందుకోసం వారు చేరో కోటి రూపాయల నిధులు కేటాయించారని తెలిపారు. చేనేతలకు చంద్రబాబు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని మరోసారి రుజువైందన్నారు. చనేత వస్త్రాలు ధరించాలని, మన సంప్రదాయాలను కాపాడుకుందామని, నేతన్నలకు అండగా ఉందామని ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా తమ ప్రభుత్వం ప్రచార కార్యక్రమాలు చేపట్టిందన్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలతో పాటు వినియోగం పెరిగేలా ఎయిర్ పోర్టుల్లోనూ ఆప్కో షోరూమ్ లు ఏర్పాటు చేశామన్నారు. త్వరలో విదేశాల్లోనూ చేనేత ఎగ్జిబిషన్లు నిర్వహించబోతున్నామని, ప్రతి ఒక్కరూ వారానికి ఒకసారయినా చేనేత వస్త్రాలు ధరించాలని మంత్రి సవిత అసెంబ్లీ వేదికగా కోరారు.

## 46.52 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక దోపిడీ

-మొదటిపేజీ తరువాయి



ట్రిబ్యునల్ విధించింది. దీంతో గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పుపై సుప్రీంను జేపీ వెంచర్స్ ఆశ్రయించింది. సెప్టెంబర్ 13న సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు తాజాగా రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. జీడీ స్టీరియో డేటా, 2డీ గూగుల్ ఎర్త్ ప్రో ఇమేజెస్‌ను ఉపయోగించి ఇసుక అక్రమాలను ఏపీ ప్రభుత్వం వెలుగులోకి తీసుకువచ్చింది. గత నాలుగేళ్లలో జరిగిన ఇసుక అక్రమాలన్నింటినీ 329 పేజీలలో సాక్ష్యాలతో సహా సుప్రీం కోర్టుకు ఏపీ ప్రభుత్వం వివరించింది.

**అఫిడవిట్‌లో పేర్కొన్న అంశాలు ఇవే..**

"రాష్ట్రవ్యాప్తంగా ఇసుక వనరులున్న ప్రాంతాల్లో జరిగిన అక్రమ తవ్వకాలను గుర్తించడానికి ఏపీ స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ఏపీఎస్ఏసీ) ద్వారా శాటిలైట్ ఇమేజ్‌లను ఉపయోగించి అధ్యయనం చేస్తున్నాం. అత్యాధునిక జియోస్పేషియల్ టెక్నాలజీస్ ఆధారంగా ఈ సంస్థ శాస్త్రీయమైన సాంకేతిక మద్దతు అందిస్తోంది. జీడీ స్టీరియో డేటా, 2డీ గూగుల్ ఎర్త్‌ప్రో ఇమేజెస్‌ను ఉపయోగించి అధ్యయనాన్ని కొనసాగిస్తున్నాం. లోతైన అధ్యయనం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 478 ఇసుక రీచ్‌ల జియో కోఆర్డినేట్స్‌ను ఏపీఎస్ఏసీకి అందించాం. ఇప్పటి వరకు అక్రమంగా ఇసుక తవ్విన 135 ప్రాంతాలను గుర్తించారు. దీనిపై తదుపరి విశ్లేషణ కొనసాగుతోంది. ఇప్పటి వరకు ఏపీఎస్ఏసీ అందించిన మధ్యంతర నివేదిక ప్రకారం 2021-24 మధ్యకాలంలో 465.26 హెక్టార్లలో 46,52,600 ఘనపు మీటర్ల ఇసుక అక్రమ తవ్వకాలు జరిగినట్లు తేలింది. ఆగస్టు 23న సమర్పించిన అఫిడవిట్ ప్రకారం జేపీవీఎల్ సంస్థకు 9 కేసుల్లో షోకాజ్ నోటీసులు, రూ.916.19 కోట్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశాం. దీనికి అదనంగా జేపీవీఎల్, జీసీకేసీ, ప్రతిమా సంస్థలకు 27 కేసుల్లో షోకాజ్ నోటీసులిచ్చాం. ఆగస్టులో అఫిడవిట్ దాఖలు చేసే సమయానికి చర్యలు తీసుకోని సంస్థలపై ఇప్పుడు కొత్తగా 25 కేసుల్లో చర్యలకు ఉపక్రమించాం. జేపీవీఎల్, జీసీకేసీ, ప్రతిమాలతోపాటు నిబంధనలు ఉల్లంఘించిన ఇతర సంస్థలపై మొత్తం 13 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశాం. ఈ సంస్థలు చేసిన నేరాల తీవ్రత, దానివల్ల జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని వేగంగా దర్యాప్తు జరిపి శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని డీజీపికి విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర గనుల శాఖ అక్టోబర్ 18న లేఖ రాసింది. దీనికితోడు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఇసుక అక్రమ తవ్వకాలను అడ్డుకోవడంలో విఫలమైన జిల్లా గనులు, భూగర్భవనరులశాఖ అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నాం. ఇప్పటికే అధికారులందరికీ షోకాజ్ నోటీసులిచ్చాం. ఇసుక అక్రమ తవ్వకాల చుట్టూ ఉన్న కార్యకలాపాలపై ఏసీబీ విచారణ కూడా చేయిస్తున్నాం. రాష్ట్రంలో చట్టవిరుద్ధమైన ఇసుక తవ్వకాల నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. ఈ వ్యవహారంలో పారదర్శకత తీసుకొచ్చి, అక్రమ మైనింగ్, రవాణాను అరికట్టడానికి ఏపీ శాండ్ మేనేజ్‌మెంట్ పోర్టల్‌ను ప్రారంభించాం" అని ప్రభుత్వం అఫిడవిట్‌లో పేర్కొంది.

వెలుగు ePaper www.shanmukhavelugu.com


షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# బాలలకు బంగారు బాల్యాన్ని అందించడమే లక్ష్యం

## జిజిహెచ్‌లో కంగారు మదర్ కేర్ సెంటర్ ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 19)**

జిల్లాలోని బాలలకు బంగారు బాల్యాన్ని అందించే కార్యక్రమంలో భాగంగా ఒంగోలు జిజిహెచ్‌లో కంగారు మదర్ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చెప్పారు. మంగళవారం ఆమె జి.జి.హెచ్.ను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ న్యూ బోర్న్ మదర్ కేర్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే కనిగిరి సి.హెచ్.సి.లో కెఎంసీ ఫైలెట్ ప్రాజెక్ట్‌ను చేపట్టేందుకు శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంను జిల్లాలో పలు ప్రాంతాల్లో విస్తరించే ప్రణాళికలో భాగంగా ప్రస్తుతం జిజిహెచ్‌లో గైనిక్, నవ జాత శిశు కేంద్రాలను పరిశీలించినట్లు చెప్పారు. కెఎంసీ అంటే.. ? తన బిడ్డకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా సహజ సిద్ధమైన పౌచ్ (సంచి)లో దాచి ప్రాణాలు కాపాడే జీవి కంగారు. ఇదే విధానాన్ని అమలు చేయడం ద్వారా నెలలు నిండకుండా పుట్టిన శిశువులకు, బరువు తక్కువగా పుట్టిన శిశువులకు ఎలాంటి ప్రాణాపాయం కలగకుండా చూడాలన్న ఆలోచనతోనే 'కంగారు' మోడల్ ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అప్పటివరకు కడుపులో ఉండి ఈ లోకంలోకి వచ్చిన బిడ్డకీ, తల్లికీ ఇప్పుడు కూడా పరస్పరం శారీరక సంబంధం ఉండేలాగా బిడ్డను తన ఛాతి పైన సాధ్యమైనంత ఎక్కువ సమయం పడుకోపెట్టుకోవడం ద్వారా వెచ్చదనాన్ని, ప్రేమను తల్లి పంచడం, సరైన విధానంలో పాలు పట్టడం, పోషణ, శుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించడమే ఈ విధానం లక్ష్యమని ఆమె చెప్పారు.

**డ్రైనేజీ సమస్యకు పరిష్కారం...** దాదాపు రెండు గంటల పాటు జిజిహెచ్‌లో కలెక్టర్ తనిఖీలు నిర్వహించారు. తొలుత గైనిక్ విభాగంలోని లేబర్ రూముతో పాటు అన్ని వార్డులను పరిశీలించారు. జిజిహెచ్ సూపెరింటెండెంట్, గైనిక్ హెచ్ఓడిలను ప్రసవాలు, క్రిటికల్ కేర్ ప్రొసీజర్ ని అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్య ఉందని, దానిని పరిష్కరించామని, నేటితో సమస్య కొలిక్కి వస్తుందని అధికారులు ఆమెకు తెలిపారు. వార్డుల్లో బాత్ రూమ్స్ ను కలెక్టర్

# మాది లైసెన్స్ షాపు

## మద్యం దుకాణం ముందే మరో అనుమతులు లేని మద్యం దుకాణం ఏర్పాటు
## అక్కడే మద్యం తాగడం ..కొట్టుకోవడం..తిట్టుకోవడం
## పేరుకే మద్యం అమ్మకాలు..రెస్టారెంట్లను మించి సిట్టింగులు
## చూసి చూడనట్టు ప్రవర్తిస్తున్న ఎక్సైజ్‌శాఖ అధికారులు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, నవంబర్ 19)**

కూటమి ప్రభుత్వంలో నూతనంగా ఏర్పాటు చేసిన మద్యం షాపుల వద్ద పరిస్థితి చూస్తే అసెంబ్లీ సమావేశాలను తలదన్నుతున్నాయి. పేరుకే మద్యం అమ్మకాలకు అనుమతులు పొందిన లైసెన్సు షాపుల వద్ద నిత్యం వందల సంఖ్యలో మందుబాబులు సిట్టింగ్ వేస్తున్నారు. అక్కడే మద్యం కొనుగోలు చేసి అక్కడే తాగడం, ఘర్షణలకు దిగడం, స్పృహ తప్పి పడిపోవడం వంటి సన్నివేశాలు చూస్తుంటే తాగర అన్న తాగి ఊగర అన్న అంటు మద్యం బాబుల వీరంగాలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఉదయం పది గంటల నుండి మొదలై రాత్రి పది గంటల వరకు మద్యం షాపుల ప్రాంగణంలోనే సకల సౌకర్యాలు ఉండటంతో అక్కడే నేలపైన రౌండ్ టేబుల్ సమావేశాలు జరుగుతున్నాయి. లైసెన్స్ మద్యం షాపుల ఏర్పాటు కేవలం మద్యం అమ్మకానికే అనే నిభందనలు ఉన్నా మాదే ప్రభుత్వం అంతా మా ఇష్టం అన్న రీతిలో మద్యం షాపులు బార్ అండ్ రెస్టారెంట్లను తలపిస్తున్నాయి.

**నీళ్ళు, గ్లాసులు, టచ్చింగ్....**

**నేలమీదే సిట్టింగ్ :** గత ప్రభుత్వ హాయాంలో మద్యం షాపులలో మద్యం కొనుగోలు చేసి హొటళ్ళకు, బయటి ప్రదేశాలకు మద్యం బాబులు వెళ్ళేవారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో మద్యం షాపుల ప్రాంగణంలోనే మద్యం షాపుల యజమానులు నీళ్ళు, గ్లాసులు, టచ్చింగ్‌ల సౌకర్యాలను ఏర్పాటు చేయడంతో మద్యం బాబులకు అనుకూలమైన ప్రదేశాలుగా మారాయి. దీనికి తోడు బయట ప్రదేశాలలో, రెస్టారెంట్లలో మద్యం సేవిస్తుంటే పోలీసుల దాడులుంటాయని, మద్యం షాపు ప్రాంగణంలో ఆ సమస్య లేదని మద్యం బాబులు మత్తయిన సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**అధికారులు షాపుల వైపు చూసినా చర్యలు శూన్యం :** ఇటీవల కాలం రెండు వాహనాలలో వచ్చి ఎక్సైజ్‌శాఖ అధికారులు మద్యం షాపులలోకి ప్రవేశించి తనిఖీలు చేసిన, ఆ మద్యం షాపులలో (తరువాయి 4లో...)

# డాక్టర్ మన్నే కోసం

# అమరావతికి తెలుగుతమ్ముళ్ళు

## మండలం నుండి దాదాపు వంద వాహనాల్లో
## నారా లోకేష్ వద్దకు మన్నే అభిమానులు
## నియోజకవర్గంలోని ప్రతి మండలం నుండి వెళ్ళేందుకు కార్యచరణ
## తెలుగుదేశం పార్టి సీనియర్ నాయకుడు మన్నేకు మద్దతుగా
## నియోజకవర్గంలో భారిగా ఏకమవుతున్న అనుచరగణం
## కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి మన్నె కు ఎరిక్షన్‌బాబుకు పెరిగిన దూరం




**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, నవంబర్ 19)**

తెలుగుదేశం పార్టి ఆవిర్భావం నుండి నియోజకవర్గంలోనే కాకుండా దర్శి, మార్కాపురం నియోజకవర్గాలలో పార్టీ అభివృద్ధికి కృషి చేసి యర్రగొండపాలెం నియోజకవర్గంలోనే పార్టికి చిరునామాగా మారిన ప్రముఖ వైద్యులు డాక్టర్ మన్నే రవీంద్ర అభిమానులు,

# డ్రోన్ డ్రివెన్ పోలీసింగ్‌కు శ్రీకారం

## ప్రకాశం ఎస్పీ ఏఆర్ దామోదర్

## అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకొని డ్రోన్ కెమెరాల
## వినియోగంలో నిష్ణాతులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో పోలీస్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ
## మహిళా పోలీస్ కానిస్టేబుల్‌ను డ్రోన్ పైలట్స్‌గా మలిచేలా శిక్షణ
## మెరుగైన పోలీస్ సేవలందించేందుకు
## టెక్నాలజీపై పోలీసులు అవగాహన పెంచుకోవాలి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 19)**

జిల్లా పోలీసులు అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకొని డ్రోన్ కెమెరాల వినియోగంలో నిష్ణాతులుగా తీర్చిదిద్దే ఉద్దేశ్యంతో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రత్యేక శిక్షణా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మహిళా పోలీస్ కానిస్టేబుల్‌లకు ఎస్పీ స్వయంగా డ్రోన్ ఆపరేట్ చేసి దాన్ని ఏ విధంగా ఎగురవేయాలి, ఏయే కోణాల్లో తిప్పాలి తదితర అంశాలపై మహిళా కానిస్టేబుల్స్‌కు వివరించి, పలు సూచనలు, మెళకువలు తెలిపారు. డ్రోన్ టెక్నాలజీని శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, వివిధ బందోబస్తులు, జాతరలు, ఊరేగింపుల్లో అవాంఛనీయ సంఘటనలు నిలువరించుట, ట్రాఫిక్ క్రమబద్దీకరణకే గాక రోడ్డు ప్రమాదాల నివారణ, (తరువాయి 4లో...)




# ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు కల్గి ఉండాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 19)**

ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు కలిగి ఉండాలి అలాగే వాటిని శుభ్రంగా ఉంచుకుంటూ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొని హరిత అంబాసిడర్‌లను సన్మానించారు. అనంతరం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవంకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు కలిగి ఉండాలి అలాగే వాటిని శుభ్రంగా ఉంచుకుంటూ వినియోగించు కోవాలన్నారు. నవంబర్ 19 నుండి డిసెంబర్ 5వ తేదీ వరకు కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్సు ల రిపేర్, రిస్టోర్‌ల పై దృష్టి సారించడంతో పాటు మరుగుదొడ్ల వినియోగాన్ని ప్రోత్సహించడానికి కమ్యూనిటీలో డ్రైవ్ ను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా స్కూల్స్, వసతి గృహాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని మరుగుదొడ్ల నిర్వహణపై సంబంధిత అధికారులు దృష్టి సారించి ఏవైనా మరమ్మతులు చేపట్టాల్సి వుంటే నివేదిక సమర్పించాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. (తరువాయి 4లో...)

# డాక్టర్ మన్నే కోసం అమరావతికి తెలుగుతమ్ముళ్ళు



ఆయన అనుచరగణం మంగళవారం కదంతొక్కారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఏ కార్యక్రమానికి కూడా మన్నే రవీంద్రను పిలవకుండా ఆయనను, ఆయన వర్గాన్ని దూరంగా ఉంచడంతో తెలుగుదేశంపార్టీ ప్రాణంగా చంద్రన్నే దేవుడుగా భావించే మండలంలోని మన్నే రవీంద్ర అభిమానులు స్వచ్ఛందంగా అమరావతికి తరలి వెళ్ళి నియోజకవర్గంలో జరుగుతున్న పరిస్థితుల గురించి ముఖ్యమంత్రి తనయుడు విధ్యాశాఖమంత్రి నారాలోకేష్ కు వివరించేందుకు భారి ప్రణాళిక రూపొందించారు. మంగళవారం మండలంలోని ప్రముఖ వైద్యులు మన్నే రవీంద్ర వర్గం అమరావతికి వెళ్ళిన విషయం చర్చాంశనీయంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి మన్నే రవీంద్రను పార్టి కార్యక్రమాలకు దూరంగా ఉంచడంతో ఆయన అభిమానులు భగ్గుమంటున్నా, మన్నే రవీంద్ర వారిని బుజ్జగిస్తు చంద్రన్న ఆదేశాలు మనం పాటించాలి, పార్టి తీసుకునే నిర్ణయాలు మనం కట్టుబడి ఉండి పార్టీ విధివిధానాలు గౌరవించాలంటు సముదాయిస్తు వచ్చారు. పార్టి ఆవిర్భావం నుండి పార్టి కోసం పనిచేస్తున్న మన్నే రవీంద్రకు నామినేటెట్ పదవి వస్తుందని ఆశించిన ఆయన అభిమానులు నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించకపోడంతో మండిపడుతున్నారు.





# ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు కల్గి ఉండాలి

జిల్లా వ్యాప్తంగా వున్న కమ్యూనిటి మరుగుదొడ్ల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. మరుగుదొడ్ల ఆవశ్యకత పై గ్రామ స్థాయిలో అవగాహన అవసరం అన్నారు. మరుగుదొడ్ల లీకేజీలను అరికట్టడంతోపాటు కొత్త మరుగుదొడ్ల మంజూరుకు గ్రామీణ నీటి సరఫరా విభాగం బాధ్యత తీసుకుంటుందని చెప్పారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకరరావు మాట్లాడుతూ “మా టాయిలెట్ మా గౌరవం” (హమారా శాచలే హమారా సమ్మాన్) అనే నినాదంతో మంగళవారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవంలో భాగంగా వరల్డ్ టాయిలెట్ డే 2024 ప్రచారాన్ని ప్రారంభించడం, పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేయడం, లబ్ధిదారులకు ఐహెచ్‌హెచ్ఎల్ మంజూరు లేఖల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నవంబర్ 19 నుండి డిసెంబర్ 5వ తేదీ వరకు కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్సు (సిఎస్‌సిఎస్)ల రిపేర్, రిస్టోర్, రిఫైన్‌ల పై దృష్టి సారించడం, డిసెంబర్ 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు ఐహెచ్‌హెచ్ఎల్ సర్వేను ముగించి, వాటిలో వినియోగంలో వున్న ఐహెచ్‌హెచ్ఎల్ ఉత్తమ గుర్తించడం, డిసెంబర్ 10వ తేదీ ప్రచార ముగింపు, ఉత్తమ మరుగుదొడ్లను గుర్తించి వాటికీ బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వెంకట నాయుడు, డ్వామా పిడి జోసఫ్ కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాసరావు, వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# డివిజన్ స్థాయి బంగారు బాల్యం పోటీలో సత్తా చాటిన ఆల్ఫా విద్యార్థి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 19)

మార్కాపురంలో జరిగిన డివిజన్ స్థాయి పోటీలో ఆల్ఫా హైస్కూల్ పొదిలికి చెందిన కళ్ళం సులోచన డ్రాయింగ్‌లో ద్వితీయ బహుమతి సాధించింది. జిల్లా ఉప విద్యాశాఖధికారి చేతులు మీదుగా బహుమతి అందుకుంది. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గైడ్ టీచర్ నజీర్‌ని అభినందించారు.

# పొలం పిలుస్తోందితో రైతులకు మేలు

## ఏవో వెంకటేష్





(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, నవంబర్ 19)

మండలంలోని ధర్మవరం, వెంకట కృష్ణాపురం రెండు గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలనుసరించి వ్యవసాయ , అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించటం జరిగిందని మండల వ్యవసాయ అధికారి సిహెచ్ వెంకటేష్ తెలిపారు.వ్యవసాయ అధికారి వెంకటేష్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమం వల్ల క్షేత్రస్థాయిలోనే అవగాహనతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. గార్లపేట , వేమవరం గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కంది పంటలల్లో రైతులకు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి, కంది పంటలల్లో రైతులు తెలిపిన సమస్యలను గుర్తించి పంటలలో వచ్చే కుచ్చు తెగులు నివారణకు ప్రోపర్గేట్ 400 మి. లీ./ ఫెనాజాక్విన్ 500 మీ. లీ స్పైరొమేసిఫిన్ 240 మీ. లీ ఒక ఎకరానికి పిచికారీ చేయాలనీ, వేరు కుళ్ళు నివారణకు బ్లైటాక్స్ ను ఒక లీటర్ నీటిలో 3.0 గ్రా. కలిపి మొదలు బాగా తడిచే విధంగా పిచికారీ చేయాలనీ సూచించారు.రైతులకు చీడపీడ నివారణ చర్యలు తెలిపారు. అలాగే వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు వారు కూడా సంబంధించిన సమాచారం రైతులకు అవగాహనా చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు కె. స్టీఫెన్, పశు సంవర్ధక శాఖ సిబ్బంది,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# బాలలకు బంగారు బాల్యాన్ని అందించడమే లక్ష్యం





స్వయంగా పరిశీలించారు. అపరిశుభ్రంగా ఉన్న వార్డు హెడ్ నుర్సులకు ఛార్జి మెమో ఇవ్వాలని సూపరింటెండెంట్ ను ఆదేశించారు. అనంతరం నవ జాత శిశు కేంద్రాన్ని, పోషకాహార కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ అందిస్తున్న సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట సూపరెంటెండెంట్ డాక్టర్ టి జమున, డిప్యూటీ సూపరెంటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్, పలు విభాగాల హెచ్ఓడిలు ఉన్నారు.

# మాది లైసెన్స్ షాపు



మద్యం బాబుల సిట్టింగ్ వ్యవహారం చూసిచూడనట్టుగా వదిలేసి వెళ్ళిపోయారు. సిట్టింగ్ వ్యవహారం పై చర్యలు తీసుకుంటారేమో అని అందరు అనుకుంటే, మద్యం రేట్లపై ఆరాతీసి మద్యం మత్తులో కొట్టు మిట్టాడుతున్న ఓ మందుబాబుకు నీళ్ళ బాటిల్ ఇచ్చి వెళ్ళడం విశేషం. దీంతో యర్రగొండపాలెం మద్యం షాపుల వద్ద జరుగుతున్న మద్యం బాబుల సమావేశాలు, చర్చలు అధికారందరికి ఎరుకే అని చర్చించుకుంటున్నారు.



# డ్రోన్ డ్రివెన్ పోలీసింగ్‌కు శ్రీకారం

విపత్తులను ఎదుర్కొనుటలో, తీర ప్రాంత గస్తీకి, హైవేలపై బైక్ రేసులు అరికట్టుట, ఈవ్ టీజింగ్ సర్వేలన్స్, మాదకద్రవ్యాలు విక్రయించడం, సేవించడం, నాటుసారా తయారీ, పేకాట స్థావరాలు, బహిరంగ, పబ్లిక్ ప్రదేశాల్లో మద్యపానం వంటి చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ కెమెరాల ద్వారా పగలు, రాత్రుళ్ళు నిఘా నిర్వహించి వాటిని నియంత్రించడంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.పోలీస్ సిబ్బందికి డ్రోన్ ఎగురవేసే సామర్థ్యాన్ని, డ్రోన్ టెక్నాలజీ పై అవగాహన తెచ్చే విధంగా వారిని తీర్చిదిద్దుతామన్నారు. డ్రోన్లన్నీ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేసి మానిటర్ చేయటం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 300 మంది పోలీస్ సిబ్బందికి డ్రోన్ ఆపరేటర్స్‌గా ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని, జిల్లాలో డ్రోన్ డ్రివెన్ పోలీసింగ్ చేపడతామని తెలిపారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలందించుటకు టెక్నాలజీపై పోలీసులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ కెవి రాఘవేంద్ర, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ వి సూర్యనారాయణ, పిసిఆర్ ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి, ఒంగోలు తాలూకా పీఎస్ ఎస్ఐలు కృష్ణ పావని, అనిత, సిబ్బంది పాల్గొన్నారు.







# “గుడ్ టచ్”, “బ్యాడ్ టచ్”పై అవగాహన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 19)







విద్యార్థులకు గుడ్ , బ్యాడ్ టచ్, ప్రేమ, చీటింగ్, మాదక ద్రవ్యాల వలన జరిగే అనార్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలపై విస్తృత అవగాహన కల్పించారు ప్రకాశం జిల్లా పోలీసులు. ప్రకాశం జిల్లా ఎస్పీ ( ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు , సిబ్బంది మంగళవారం పలు పాఠశాలు/కళాశాలల్లోని విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ప్రేమ, చీటింగ్, లైంగిక దాడులు, మాదక ద్రవ్యాల వినియోగం వలన జరిగే అనార్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలపై , డయల్ 100/112 సేవల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా విద్యార్థినులకు “గుడ్ టచ్” మరియు “బ్యాడ్ టచ్” మధ్య తేడా తెలుసుకోవడం, అనుమానాస్పద వ్యక్తులు, వారి వ్యవహారశైలిని గుర్తించడం, స్వీయ రక్షణ, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్ , చట్టాలపై కూడా అవగాహన కల్పించారు. పిల్లలు స్మార్ట్ ఫోన్లలో సోషల్ మీడియా వినియోగిస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరణ ఇచ్చారు. ఫేక్ ఎస్ఎంఎస్ లు, ఓటీపీ మోసాలు, బ్యాంకు నుండి అని ఫోన్లు, లింకులు పంపి చేసే చేసి మీ కేవైసీ పెండింగ్ అని జరిగే మోసాలు, డిజిటల్ అరెస్ట్ అనగా పోలీస్, సిబిఐ, వివిధ ఉన్నత శాఖల అధికారులంటూ ఫోన్ చేసి డబ్బులు వసూలు చేయడం వంటి ఇతర సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఒకవేళ సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపడం ద్వారా కొంతమేర నష్టపోయిన డబ్బును తిరిగి పొందచ్చని తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక సమస్యలను వివరించారు, గంజాయి లాంటి డ్రగ్స్ రవాణా చేసినా, అమ్మినా, సేవించినా కేసులు నమోదు చేయబడతాయని, ఒకసారి డ్రగ్ కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదయ్యితే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని, పాస్ పోర్ట్, వీసాల వంటివి రావని, మాదకద్రవ్యాలు మీ దరి చేరకుండా స్మార్ట్‌గా వ్యవరించాలని, యువత ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని బంగారు జీవితాన్ని బాటలు వేసుకోవాలని సూచించారు. ప్రతిరోజు జరుగుతున్న యాక్సిడెంట్లు గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన నియమాలు, ఇన్సూరెన్సు చేపించుకోవడం, రహదారులపై హెల్మెట్ మరియు సీటు బెల్ట్ ధరించడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం వంటి అనేక ముఖ్యమైన ట్రాఫిక్ నియమాలు గురించి విద్యార్థులకు వివరించారు. ఏదైనా అత్యవసర సమయంలో పోలీసు వారి సహాయం పొందాల అంటే అటువంటి సమయంలో డయల్ - 100/112 కు కాల్ చేయడం ద్వారా సమీపంలోని పోలీస్ స్టేషన్ సిబ్బందిని నుండి సత్వర సహాయం అందుతుందని తెలిపారు.

# 30 క్వార్టర్ బాటిళ్లు, 8 ఫుల్ బాటిళ్లు సీజ్

## ముగ్గురు అరెస్టు





(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 19)

మండలంలోని తురిమెళ్ళ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఓ బెల్ట్ షాపుపై ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ ఒంగోలు అధికారులు, టాస్క్ ఫోర్స్ మార్కాపురం వారితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఓ మహిళను అదుపులోకి తీసుకుని ఆమె వద్ద నుండి 15 క్వార్టర్ (180 ఎంఎల్) బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా బేస్తవారిపేట మండలంలోని పీవీ పురం గ్రామంలో ఓ వ్యక్తి వద్ద నుండి 8 ఫుల్ (750 ఎంఎల్) బాటిళు స్వాధీనం చేసుకున్నారు .అదే గ్రామంలో ఓ మహిళ వద్ద నుండి 15 క్వార్టర్ (180ఎంఎల్) బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన పోలీసులు



**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 19)**

జిల్లా ఎస్పి దామోదర్ ఆదేశాల మేరకు మంగళవారం కంభం పట్టణంలోని బాలికల పాఠశాలలో కంభం సీఐ కె.మల్లికార్జునరావు మరియు ఎస్సై నరసింహారావు పాల్గొని విద్యార్థినులకు సైబర్ నేరాలపై, ఆకతాయిలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మల్లికార్జున రావు, ఎస్సై నరసింహారావు మాట్లాడుతూ విద్యార్థినులు ఆకతాయిలపై అప్రమత్తంగా ఉండాలని వాళ్లు మీతో ప్రవర్తించే తీరుబట్టి (గుడ్ టచ్, బ్యాడ్ టచ్ )వాళ్లు చెడ్డ వాళ్ళ మంచి వాళ్ళ అనేది గ్రహించాలని మీతో ఎవరైనా ఆకతాయిలు అసభ్యకరంగా ప్రవర్తిస్తే పోలీసు వారికి తెలియజేయాలని అలాంటి వాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని మీరు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని అలాగే సైబర్ నేరగాళ్ళ వలలో పడి ఈజీ మనీ అనే పేరున మీనుంచి డబ్బులు వసూలు చేసి మోసంచేస్తారని ఈమధ్య కాలంలో సైబర్ నెరగాళ్లు అనేక చోట్ల ఈజీ మనీ పేరిట చాలామందిని మోసం చేశారని కాబట్టి మీరు ఇలాంటి వాటికీ ఆశపడి డబ్బులు పోగొట్టుకోవద్దని మిమ్మల్ని ఎవరైనా ర్యాగింగ్ పేరిట ఇబ్బంది పెట్టినా, మిమ్మల్ని ఎవరైనా వెంబడిస్తున్నారని అనుమానం కలిగినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎక్కడికైనా బయటకు వెళ్లేటప్పుడు ఒంటరిగా వెళ్లకుండా మీ తల్లిదండ్రులను లేదా మీ బంధువులను వెంట తీసుకుని వెళ్లాలని ఈ సందర్భంగా విద్యార్థినులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల థర్డ్ జోనల్ పోటీల్లో ప్రతిభ





**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, నవంబర్ 19)**

ఆంధ్రప్రదేశ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికలకు థర్డ్ జోనల్ గుంటూరు ప్రకాశం నెల్లూరు క్రీడా పోటీలు ఈ నెల 14 నుంచి 17వ తేదీ వరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం ఉప్పలపాడు పల్నాడు జిల్లాలో నిర్వహించబడ్డాయి. ఈ క్రీడా పోటీల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం సింగరాయకొండ కు చెందిన పాఠశాల , కళాశాలకు చెందిన 40 మంది విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్నానీ బహుమతులు గెలుచుకున్నారు. సీనియర్ వాలీబాల్ విన్నర్స్ లో డి.నందిని, డి. సమాఖ్య, పి.సరళ,పి. పల్లవి, బి.లక్ష్మీ ప్రసన్న, ఆర్. జానీఫా గెలిచారు. జూనియర్ వాలీబాల్ విన్నర్స్ డి .జె సి ప్రియ, ఆర్. సంకీర్తన, జి.హర్షిని సిహెచ్. త్రిష, సిహెచ్ .రాధిక, జె .పూజిత గెలుపొందారు. జూనియర్ త్రో బాల్ పాఠశాలకు చెందిన పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆథోటిక్స్ 1500 మీటర్స్ ఫస్ట్ ప్లేస్, 1800 మీటర్స్ ఫస్ట్ అండ్ థర్డ్ ప్లేస్, డిస్క్ త్రో సెకండ్ ప్లేస్, లాంగ్ జంప్ సెకండ్ ప్లేస్, జావిలిన్ త్రో సెకండ్ అండ్ థర్డ్ ప్లేస్ స్థానాలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సింగరాయకొండ గురుకులం పాఠశాలకు చెందిన విద్యార్థులు సాధించారు. ఓవరాల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ చాంపియన్షిప్ పాఠశాల జట్టు కైవసం చేసుకుంది. క్రీడల్లో మంచి ఫలితాలను సాధించినందుకు పాఠశాల పీ.డీ సుధానాధురి, జీఐపీఆర్టీ బి.అరుణకుమారిలను ఎంతో నైపుణ్యంతో విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ కే. రమాదేవి, వీపీఎం వసుధా , స్కూల్ సిబ్బంది అభినందించారు.

## నూతన గృహాన్ని సందర్శించిన ఆదాల



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 19)**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగ శ్రీనివాసులురెడ్డికి చెందిన నూతన గృహాన్ని నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పరిశీలకులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నెల్లూరు నగరంలోని 4వ మైలు సెంటర్ సత్యం లేఔట్‌లో నూతన గృహాన్ని నిర్మించుకున్న నాగ శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, మల్లు సుధాకర్ రెడ్డి ఏసునాయుడు, సీహెచ్ హరిబాబు యాదవ్, లేబూరు పరమేశ్వరరెడ్డి, ఉడతా మురళీ యాదవ్, కొండేటి నరసింహారావు, ఇక్బాల్ భాయ్, మొయినుద్దీన్, కల్లూరు లక్ష్మీరెడ్డి, బెల్లంకొండ వెంకయ్య, సంధాని, నాని, శ్రీఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ క్రీడలలో విద్యార్థినులు బాగా రాణించాలి

### ఏకేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు

### అట్టహాసంగా జరిగిన ఏ.కే.యూ ఐసిటి మహిళల కబడ్డీ పోటీలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 19)**

నేటి కంప్యూటర్ యుగంలో విద్యార్థినీ, విద్యార్థులలో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతోబాటు, పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు చదువు తోబాటు సాంప్రదాయ క్రీడలు కూడా





ఎంతో అవసరమని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు అన్నారు. మంగళవారం ఏ.కే.యూ ప్రాంగణంలో నిర్వహించిన మహిళల ఐ.సి.టి. కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అంతకు ముందు అంతర కళాశాలల మహిళల కబడ్డీ టోర్నమెంట్ పోటీలను యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.రాజమోహన్ రావు, ఏ.కే.యూ.ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ.దేవీ వర ప్రసాద్‌లతో కలిసి యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈ పోటీలలో 8 కళాశాలలకు చెందిన 24 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఏ.కే.యూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ.దేవీ వర ప్రసాద్ క్రీడాకారులను యూనివర్శిటీ అధికారులకు పరిచయం చేశారు. మంగళవారం ఈ పోటీలు హెూరా హెూరీ గా సాగాయి. ఫైనల్ పోటీలు ముగిసిన తర్వాత ఆంధ్ర కేసరి యూనివర్శిటీ తరుపున తొలిసారిగా ఐ.యూ.టి పోటీలలో పాల్గొనే 12 మంది మహిళా కబడ్డీ క్రీడాకారులను ఎంపిక చేసి వారికి యూనివర్శిటీ తరుపున ఆడేందుకు అవకాశం కల్పించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఏ.కే.యూ.ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజమోహన్ రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రకేసరి యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు మాట్లాడుతూ క్రీడల యందు మహిళలు కూడా ఆసక్తిని కనపరచాలని అన్నారు. అంతే కాకుండా మహిళా క్రీడాకారులు తమకు బాగా ఆసక్తి ఉన్న క్రీడలలో పాల్గొనడం ద్వారా ప్రతి ఒక్కరి లోనూ మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తాయని, ఉన్నత స్థాయి చదువుల కోసం కృషి చేస్తున్న విద్యార్థులకు స్పోర్ట్స్ కోటా కింద అడ్మిషన్లు లభిస్తాయని అన్నారు. అంతే కాకుండా క్రీడలు శారీరక ఆరోగ్యం విషయంలో ఎంతగానో ఉపయోగ పడతాయని,దేహ దారుఢ్యం పెంపొందడానికి ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు. ఏ.కే.యూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు మాట్లాడుతూ ఆటల పోటీల ద్వారా ఐకమత్యం, క్రీడా స్ఫూర్తి తోబాటు జాతీయ సమైక్యత, సమగ్రత లక్షణాలు ప్రతి ఒక్కరి లోనూ పెంపొందుతాయని ఆయన పేర్కొన్నారు.

ఆటల పోటీలలో గెలుపోటములు సహజమేనని, ప్రతి ఒక్క క్రీడాకారుడు టీము స్పిరిట్ తో ఆటల్లో పాల్గొనాలని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ.దేవీ వర ప్రసాద్ అన్నారు. ఈ పోటీలను ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ ప్రొఫెసర్ జి.సోమ శేఖర తోబాటు ఏ.కే.యూ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, వివిధ కళాశాలల నుంచి వచ్చిన క్రీడాకారులు,యూనివర్శిటీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు తిలకించారు.

## నేటి బాలలే రేపటి మన దేశ భవిష్యత్తు

### స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో బంగారు బాల్యం కార్యక్రమం




**(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 19)**

నేటి బాలలే రేపటి మన దేశ భవిష్యత్తు బంగారు బాల్యం విలువైనది అని అది బాలల ఉజ్జల భవిష్యత్తుకు నాంది కావాలి అని ,విద్య ప్రతి ఒక్కరికి చేరాలని బాలల హక్కుల ను కాపడ వలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీడీవో శర్మ, ఎంఈఓ లు జి .సంజీవ్, ఆర్ శ్రీనివాసులు, సిడిపిఓ సరోజినిలు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు మండలంలోని పెదఇర్లపాడు జడ్పీహెచ్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు షేక్ అబ్దుల్ సుభాన్ అధ్యక్షతన స్వయంకృషి సేవా సంస్థ డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిం చినారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శర్మ, ఎంఈఓ లు జి సంజీవ్, ఆర్ శ్రీనివాసులు, జిసిడి ఓ సరోజిని, ఈ ఓ ఆర్ డి నాగమల్లేశ్వరి లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బంగారు బాల్యాన్ని సంరక్షించాలన్నారు. అబ్బాయిలు అమ్మాయిలు ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ కాదని అమ్మాయిలు అబ్బాయిలు ఇద్దరు సమానమే అన్నారు. బాల కార్మిక లేని ప్రకాశంగా తీర్చిదిద్దాలన్నారు.బాల్య వివాహాలు ఎక్కువగా అబ్బాయిల కంటే ఆడపిల్లల్లోనే జరుగుతున్నాయని అన్నారు. బాల్యవాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని అన్నారు. డ్రాప్ అవుట్ బాలికల్లోనే ఎక్కువగా ఉంటున్నాయన్నారు. బాల్య వివాహాలు ఎస్సీ, ఎస్టీ బీసీ వర్గాల్లో అధికంగా జరుగుతున్నాయని బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. బాల్య వివాహాలు రహిత ప్రకాశంగా చేయాలన్నారు. బాల్య వివాహాలు జరుగుతున్నప్పుడు చైల్డ్ లైన్ 1098 గాని, పోలీసు వారికి గాని, ఐ సి డి ఎస్, స్వచ్ఛంద సంస్థలకి ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసిన వారి సమాచారం గోప్యంగా ఉంచుతారన్నారు. ఎంపీటీసీ మైల రవణమ్మ, సర్పంచ్ పోలం లక్ష్మీదేవి, అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులతో పోలీసుల సదస్సు



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 19)**

ఈ నెల 19వ తేదీన ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి సీఐ ఆధ్వర్యంలో కనిగిరి టౌన్ లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థులతో సమావేశం నిర్వహించి ప్రస్తుత రోజుల్లో ప్రధానంగా జరుగుతున్న సైబర్ ఫ్రాడ్స్‌లో భాగంగా వివిధ అంశాల గురించి అనగా టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి ఫోన్ చేస్తున్నామంటూ మీ సేవలు నిలిపివేస్తున్నామంటూ ఫోన్ చేయటం డిజిటల్ అరెస్ట్ అనగా పోలీస్ ఆఫీసర్స్, సిబిఐ, వివిధ ఉన్నత అధికారులు అంటూ ఫోన్ చేసి డబ్బులు వసూలు చేయడం మీ కుటుంబ సభ్యులు వివిధ కేసుల్లో అరెస్టు అవుతున్నారు అని చెప్పి వారి ద్వారా డబ్బులు వసూలు చేయడం స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెడితే 90% రిటర్న్స్ అధికంగా వస్తాయని మోసగించటం నకిలీ వెబ్సైట్లను పంపించడం టాస్క్ మోసాలు అనగా లైక్లు, షేర్లు, కామెంట్లు చేస్తే మీకు డబ్బులు పంపుతామంటూ మభ్యపెట్టడం పార్సిల్ మోసాలు అంటూ వివిధ రకాలైనఆకర్షణీయంగాబ హుమతులనుపంపుతూఉచితంగానే అంటూ కాకపోతే ట్రాన్స్ పోర్ట్ చార్జీలుచెల్లించాలని అంటూ ఫోన్లు చేయడం క్రెడిట్ కార్డులు డెబిట్ కార్డులు తక్కువ ఇంట్రెస్ట్‌కి ఇప్పిస్తామంటూ, నాన్ ఎగ్జిక్యూటివ్‌లు ఫోన్ చేసిలింకులుక్లిక్చేయమని చెప్పటం ఫేక్ ఎస్ఎంఎస్ అనగా వేరే వారికి డబ్బులు పంపబోయి మీకు వచ్చాయంటూ ఒకసారి మీ ఓటీపీ చెప్పండి అంటూ అడగటం ఇన్కమ్ టాక్స్ రిటర్న్లు ను ఎక్కువగా తెప్పిస్తామంటూ ఫోన్లు చేసి వివిధ లింకులను వెబ్సైట్లను పంపించి మోసం చేయటం వివిధ బ్యాంకుల నుండి ఫోన్లు చేసి మీ కేవైసీ పెండింగ్లో ఉంది. వెంటనే చేపించుకోండి అంటూ లేకపోతే మీ ఖాతాలను నిలిపేవేస్తామంటూ లింకులు పంపటం ఏపీకే ఫైల్స్ అనగా వివిధ రకాలైన గుర్తింపు లేని యాప్‌ను మీ ఫోన్ లో ఇన్స్టాల్ చేసుకుంటే జరిగే పరిణామాల గురించి పార్ట్ టైం జాబ్స్ అంటూ కమిషన్ ఇస్తామంటూ మీ యొక్క వివరాలు అడిగి తీసుకోవటం ప్రతిరోజు జరుగుతున్న యాక్సిడెంట్లు గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన నియమ లు, ఇన్సూన్సు చేపించుకోవడం ,హెల్మెట్ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం.మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్ మొదలగు అంశాలపై కనిగిరి ఎస్సై , అధ్యాపకుల సమక్షంలో కళాశాల విద్యార్థులతో సమావేశమయ్యారు. అటువంటి నేరాలలో తగు జాగ్రత్తలు తీసుకొని వాటి బారిన పడకుండా ఉండేలా , ఒకవేళ సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపడం ద్వారా కొంతమేర నష్టపోయిన డబ్బును తిరిగి పొందవచ్చని తెలిపారు.

## పూర్తిస్థాయిలో పీజీటీలను ఏర్పాటు చేయాలి

### ఏపీ శాసనమండలి సమావేశాల్లో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 19)**

హై స్కూల్ ప్లస్‌లలో ఇంటర్మీడియట్‌ను బోధించేందుకు... స్కూల్ అసిస్టెంట్‌లకు ప్రమోషన్లు ఇచ్చి పూర్తి స్థాయిలో పీజీటీలను ఏర్పాటు చేయాలని శాసన మండలిలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పాఠశాలలల్లో ఏర్పాటు చేసిన హైస్కూల్ ప్లస్‌లు బలోపేతం కావాలంటే , పేద పిల్లలకు నాణ్యమైన ఇంటర్మీడియట్ విద్య అందాలంటే... తప్పనిసరిగా పీజీటీ హెూదాతో పని చేసే ఫుల్‌టైం అధ్యాపకులు అవసరం ఉందన్నారు. కాబట్టి సంబంధిత మానేజ్మెంట్ స్కూల్స్ లోని స్కూల్ అసిస్టెంట్స్‌కు ప్రమోషన్లు కల్పించి పూర్తి స్థాయి పీజీటీలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు టీడీపీ తమ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే 23% కంటే తక్కువ లేకుండా ఐఆర్‌ని ప్రకటించాలని కోరారు.

## తోకపల్లి , వైడిపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 19)**

పెద్దారవీడు వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో తోకపల్లి , వైడిపాడు గ్రామపంచాయతీ పరిధిలోని రైతుల పొలాల్లో మిరప, పత్తి పంట పొలాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారితో పాటు వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పత్తి , మిరప పంటలలో తెగుళ్లు నివారణ చర్యలు ఎలా చేపట్టాలో తెలియజేశారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం సీజన్లో తెగుళ్లు రావడం జరుగుతుందని, వాటిల్లో ఎక్కువ మిరపలో ఆకు ముడత తెగుళ్లు దాన్ని జెమినీ వైరస్ ,అంటారు కుకుంబర్ మొజాయిక్ తెగులు, మూవు తెగుళ్లు , పత్తిలో వేరుకులు తెగుళ్లు ,వడలు తెగుళ్లు, ఆల్టనేది ఆకుమచ్చ తెగుళ్లు, వంటివి ఎక్కువ సోకుతాయని వాటికి తీసుకోవలసిన జాగ్రత్తలు, గుర్తింపు లక్షణాలు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మండల వ్యవసాయ అధికారి కే బుజ్జి బై, గ్రామ వ్యవసాయకులు ప్రేమ్ కుమార్, రామాంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

# నగర పౌరులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## ట్రాఫిక్ సీఐ వై పాండురంగారావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 19)

నగర పౌరులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ వై పాండురంగారావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఆటో డ్రైవరు పిల్లలను పరిమితి సంఖ్యలో మాత్రమే ఎక్కించుకోవాలన్నారు. విధిగా యూనిఫామ్ ధరించి ఉండాలన్నారు. పిల్లలను డ్రైవర్లకు ఇరువైపులా కూర్చోబెట్టరాదన్నారు. సీటు కెపాసిటీ వరకు మాత్రమే పిల్లలను ఎక్కించుకోవాలన్నారు. ఆటోలో వెనుక వైపు వేలాడు లాగా కూర్చోబెట్టరాదన్నారు. స్కూల్ బస్సులు కూడా పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకోరాదన్నారు. పిల్లలను ఎక్కించుకునేటప్పుడు, దింపేటప్పుడు రోడ్డు సైడ్ మార్జిన్ లో మాత్రమే వాహనము ఆపాలన్నారు. వాహనము సంబంధించిన అన్ని పేపర్లు డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన డ్రైవర్ లైసెన్సులు ఆర్టీవో ద్వారా క్యాన్సిల్ చేయబడును. స్కూల్ యాజమాన్యం కూడా విధిగా ప్రతి రోజు పై తెలిపిన విషయాలు అన్నీ కూడా తప్పనిసరిగా చెక్ చేసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలలో అత్యధిక భాగం హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడపడం వల్ల జరుగుతున్నవి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఐఎస్‌వో సర్టిఫైడ్ హెల్మెట్ వాడటం ఉత్తమమన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడిపే వారిపై చలనాలు విధించి చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి వాహనాదారుడు తమ వాహనానికి తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించాలన్నారు. అది ఫోర్సో ఉండేటట్లు రెన్యువల్ చేయించాలన్నారు. ఫేక్ ఇన్సూరెన్స్ కలిగి ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకోబడుతుందన్నారు. అదేవిధంగా ఫేక్ ఇన్సూరెన్స్ లో తయారు చేసే వారిపై కూడా క్రిమినల్ కేసులో రిజిస్టర్ చేయబడతాయన్నారు. ఒంగోలు నగరంలో బైక్ రేస్‌లో పూర్తిగా నిషేధించడమైందన్నారు. అటువంటివి నగర పరిధిలో నిర్వహించి నట్లయితే వాటిని డ్రోన్ కెమెరా ద్వారా , మఫ్టి సిబ్బంది ద్వారా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందన్నారు. పేరెంట్స్ పిల్లలకు హై స్పీడ్ వెహికల్స్ ఇప్పించినప్పుడు వాళ్లు ఏం చేస్తున్నారు అనేది కూడా గమనించుకోవాలని సూచించారు. ఎవరైనా వ్యాపారస్తులు ఫుట్‌పాత్ రోడ్డు ఆక్రమించి షాపులు, వస్తువులు ముందు భాగంలో పెట్టి ట్రాఫిక్ అంతరాయం కలిగించినట్లయితే వారిపై కొత్త బీఎన్ఎస్ చట్టా ప్రకారం చేసి కేసు రిజిస్టర్ చేసి 1000/- రూపాయల నుండి రూ.5,000 వరకు కోర్టులో జరిమానా వించబడుతుందన్నారు.

ప్రతి వాహనానికి తప్పనిసరిగా వాహన పేపర్లు , డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. మాడిఫైడ్ సైలెన్సర్‌లు పెట్టించరాదన్నారు.

వాహనానికి ముందువైపు, వెనుక వైపు తప్పనిసరిగా ఆర్టీఏ అప్రూవడ్ ఐఎన్‌డీ నెంబర్ ప్లేటు మాత్రమే బిగించాలన్నారు. డ్రంకన్ డ్రైవ్ చేసిన వారికి పదివేల వరకు జరిమానా, జైలు శిక్ష విధించబడుతుందన్నారు. వాహనం పేపర్లు , డిజిటల్ లైసెన్స్, పెండింగ్ చాలాన్ తదితర సేవలకు గూగుల్ ప్లేస్టోర్ నుంచి, నెక్స్ట్‌జన్ ఎం పరివాహన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

# మా ధీనంలోనే పినాకిని షీ ఫామ్స్ కంపెనీ

**ఫ్రాడ్ పత్రాలను సృష్టించి అజయ్ ఘోష్**
**ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడు**
**పోలీసుల పై మండలంలోని పెద్దమనిషి పై దుష్ప్రచారం చేస్తున్నాడు**
**కంపెనీకి సంబంధించి ఒక్క ఆధారం అజయ్ ఘోష్ వద్ద ఉంటే**
**కంపెనీని విడిచి వెళ్లడానికి మేము సిద్ధం**
**సోమన శ్రీనివాసులురెడ్డి**



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, నవంబర్ 19)

మండలంలోని మడపల్లి యనమదలలో ఉన్న పినాకిని షీ ఫామ్స్ కంపెనీ 2006 లో చేజర్ల వెంకటేశ్వర్లు అనే వారి వద్ద కొనుగోలు చేశామని. 19 సంవత్సరాల నుంచి తమ అధీనంలోనే ఉందని సోమన శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అజయ్ ఘోష్ అనే వ్యక్తి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నాడని అది మంచిది కాదని,పోలీసులపై కూడా అసత్య ఆరోపణలు చేస్తున్నాడని,అతనికి కంపెనీకి ఎటువంటి సంబంధం లేదని,తాము గతంలో రెండు సార్లు జామాయిలు కొట్టి ఉన్నామని ఇప్పుడు అధిక లాభాలు వస్తున్నాయని దురాశతో చేజర్ల మండలంలోని కొంతమంది రౌడీలను అడ్డుపెట్టుకొని వారికి వచ్చే లాభాలు కొంత తీసుకోమని, ఫ్రాడ్ పత్రాలను సృష్టించి తమపై అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తు న్నాడని,ఈ వ్యవహారాన్ని మండలంలోని ఒక పెద్ద మనిషి దగ్గరకు తీసుకు వెళితే ఆయన పైన కూడా వారు దుష్ప్రచారం చేస్తున్నాడని అతని వద్ద కంపెనీకి సంబంధించి ఒక్క ఆధారం ఉన్న కంపెనీని విడిచిపోవడానికి తాము సిద్ధమని తెలిపారు.

# ఇందిరాగాంధీ ఆశయాలను కొనసాగిస్తాం

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా**
**జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఇందిరా గాంధీ జయంతి**






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 19)

భారతదేశ మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ,భారతరత్న ఇందిరాగాంధీ 107వ జయంతి ఉత్సవాలను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ గరీబీ హటావో నినాదంతో పేదరిక నిర్మూలన కోసం ఈతోదికంగా కృషి చేశారని, బ్యాంకులు జాతీయకరణ కూడా చేశారని, పేదలకు, రైతులకు,అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ఇందిరాగాంధీ కృషి చేశారని,దేశ సమైక్యత, సమగ్రత కాపాడడం కోసం శ్రీమతి ఇందిరా గాంధీ తన ప్రాణాలను సైతం పణంగా పెట్టారని ఇందిరాగాంధీ ఆశ ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ ప్రతిన పూనిందని షేక్ సైదా అన్నారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు, దర్శి కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తలు పాలపర్తి విజేష్ రాజ్, కైపు వెంకటకృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా పార్టీ మాజీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, పార్టీ సీనియర్ నాయకులు గోరంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి దాసరి రవి, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు సుధీర్, ఒంగోలు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు గిద్యోన్, తెలగ తోటి అజయ్, భాషా, వలి, ప్రసాద్, అంకబాబు తదితరులు పాల్గొన్నారు.

# హైవే పై రేసా..అయితే కేసే..!







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 19)

హైవే పై రేసులు చేసేవారి ఆట కట్టించాలని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ వినూత్న ఆలోచనతో డ్రోన్లను ఉపయోగించి హైవేపై రేసింగ్ లను నిరోధించి తలిచారు. రేసింగ్‌లకు పాల్పడుతూ యువత దుర్మరణం పాలవుతున్నారని ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. లైసెన్సులు లేకుండా గాని, త్రిబుల్ రైడింగ్‌లు, గాని మైనర్ లు గాని వాహనాలను నడపకూడదని ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ సూచించారు. దీనిలో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు తాలూకా సిఐ అజయ్ కుమార్, కొప్పోలు ఫ్లైఓవర్ వద్ద రెండు డ్రోన్లను ట్రయల్ రన్‌గా హైవేపై ఎగరవేసి పరీక్షించారు. ఇక హైవేపై బైక్ రేసింగ్‌లకు పాల్పడే వారిని డ్రోన్ల సాయంతో గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు.

# ఇందిరానగర్‌లో పర్యటించిన కమిషనర్







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 19)

ఒంగోలు నగర సుందరీకరణకు సంబంధించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "వార్డుకో వారం" కార్యక్రమంలో భాగంగా ఇందిరా నగర్ వార్డ్ సచివాలయం, పేర్నమిట్ట సంతనూతలపాడు పరిధిలో జరుగుతున్న శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పనులను నగర పాలక కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించినారు. డివిజన్లో కాలువలలో పేరుకుపోయిన చెత్త చెదారాలను శుభ్రం చేయించుట, రోడ్డుకు ఇరువైపులా మట్టి దిబ్బలను , పిచ్చి మొక్కలను తొలగించుట, ఇంటి పరిసర ప్రాంతాలలో రోళ్ళు, సిమెంట్ తొట్టెలలోనీరు నిల్వ లేకుండా చూడవలసిందిగాను, స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయించవలసినదిగా, ఖాళీ స్థలయజమానులు వారి ఖాళీ స్థలాల్లో వున్న చెత్తా చెదారాలను, పిచ్చి మొక్కలను శుభ్రం చేయించవలసిందిగా వారికి నోటీసులు జారీ చేయవలసినదిగాను సంబంధిత వార్డు శానిటరీ సెక్రటరి వారిని, రోడ్లపై గుట్టలుగా వున్నా ఇంటి నిర్మాణ సామాగ్రిని త్వరితగతిన శుభ్రం చేయించవలసినదిగాను వార్డు ప్లానింగ్ సెక్రటరి వారిని ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి వీధి దీపాల మరమత్తులు, వాటర్ పైప్ లైన్ లీకేజీల మరమత్తులు, రోడ్డు గుంతలు పూడ్చివేయడం, డ్రైన్ క్లీనింగ్ (డి సిల్టేషన్) చేయించవలసినదిగా సంబంధిత వార్డు ఎమినిటీస్ సెక్రటరీను ఆదేశించారు. కాలువలోని మురుగు నీరు దిగువకు సక్రమంగా పోవునట్లు కల్వర్ట్ ల నిర్మాణము చేపట్టవలసినదిగాను, ఆ ప్రాంతములోని బోర్లను రిపేర్ చేయించి ప్రజలకు మంచినీరు సదుపాయాలు అందినట్లు చర్యలు తీసుకోవాలని, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారిని ఆదేశించారు. గైర్హాజరైన సచివాలయం సిబ్బంది వార్డ్ వెల్ఫేర్, డెవలప్ మెంట్ సెక్రటరి, వార్డ్ రెవెన్యూ ఆఫీసర్, మరియు వార్డ్ హెల్త్ సెక్రటరి, వార్డ్ శానిటేషన్ , ఎన్విరాన్మెంట్ సెక్రటరీ వారు విధులను సక్రమంగా నిర్వహించనందువలన షోకాజ్ నోటీసు ఇవ్వవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. "వార్డుకో వారం" కార్యక్రమంలో పి. వి.అనిల్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , తేల్ల చంద్రశేఖర్ , 40 డివిజన్ కార్పొరేటర్ , షేక్ బాజ్జీ, శానిటరీ ఇన్స్పెక్టర్ , చంద్ర శేఖర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , శానిటేషన్ సిబ్బంది, వార్డ్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్యలు

**శానిటర్ ఇన్స్‌పెక్టర్ నాయబ్ రసూల్**



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 19)

సైడు కాలువలో నిత్యం పూడిత తీస్తూ మురికి నీరు ఎక్కడ కూడా నిల్వ లేకుండా పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు కనిగిరి మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ నాయిబ్ రసూల్ అన్నారు. కనిగిరి మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసఫ్ ఆదేశాల మేరకు కనిగిరి పట్టణంలోని పలు వారిల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా కాలువల్లో పేరుకుపోయిన పూడితను తీస్తూ సైడ్ కాలంలో ఉన్న మురికి నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.అపరిశుభ్రమైన ప్రాంతాల్లో పరిశుభ్రము చేయించి దోమల నివారణకు ఏఎల్‌వో స్ప్రేయింగ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సెక్రటరీ నాగలక్ష్మి, మున్సిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉలవపాడు గ్రంథాలయంలో రంగవల్లి పోటీలు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 19)

మండల కేంద్రమైన ఉలవపాడు గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథవారోత్సవాలలో భాగంగా మంగళవారం రోజు పాఠశాల బాలికలకు రంగవల్లి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు 72 మంది బాలికలు హాజరయ్యారు. ఈ వారం రోజులుగా జరిపిన పోటీలలో గెలుపొందిన విజేతలకు ముగింపు వేడుకల్లో ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు గ్రంథాలయ పాలకుడు డి కోటేశ్వరరావు తెలిపారు.

# విచారణకు హాజరైన వర్మ తరపు న్యాయవాది




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 19)

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ పై సోషల్ మీడియాలో వర్మ అనుచిత వ్యాఖ్యలు చేశారని. మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో టీడీపీ మండల కార్యదర్శి రామలింగం కేసు ఫైల్ చేశారు. కేసుకు సంబంధించి 19వ తేదీన విచారణకు హాజరుకావాలని నోటీసును ఇటీవల మద్దిపాడు ఎస్ఐ శివరామయ్య హైదరాబాద్ వెళ్లి రామ్ గోపాల్ వర్మ కు అందజేశారు. కేసు విచారణలో భాగంగా సినీ దర్శకులు రామ్ గోపాల్‌వర్మ ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం విచారణకు హాజరు కావాల్సి ఉంది. కానీ రామ్ గోపాల్ వర్మ తరఫున ఆయన లాయర్ ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్‌కి హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్ గోపాల్ వర్మ తరుపున లాయర్ నగరికంటి శ్రీనివాస్ మాట్లాడుతూ సినిమా షూటింగ్‌లో పని ఒత్తిడి వల్ల ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు వర్మ హాజరు కాలేకపోతున్నారన్నారు. విచారణకు హాజరవ్వడానికి వర్మ వారం రోజులు గడువు కావాలని పోలీసులను కోరారని లాయర్ వెల్లడించారు. ఉన్నతాధికారులను సంప్రదించిన తర్వాత దీని పై నిర్ణయం తీసుకుంటామని సిఐ శ్రీకాంత్ తమకు తెలిపారని, వర్మ తరుపు లాయర్ తెలిపారు. వారం రోజులు సమయం కోరామని.. వర్మ కూడా వారం తర్వాత తన పై నమోదైన కేసుల విచారణకు హాజరవుతారని వర్మ తరఫు లాయర్ స్పష్టం చేశారు.

# 26న జరిగే మహా ధర్నాకు ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు




## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 26న జరిగే కలెక్టర్ కార్యాలయం ఎదుట మహా ధర్నాను విజయవంతం చేయాలని పిలుపు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 19)

రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా నవంబర్ 26న దేశవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయం ఎదుట మహా ధర్నా కార్యక్రమం నిర్వహించాలని, సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపును జయప్రదం చేయాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక ధర్నా కార్యక్రమం కరపత్రాన్ని ఈ నెల 19వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదుట మంచి పుస్తకం సాపు దగ్గర ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా, రాజ్యాంగ సూత్రాలకు భిన్నంగా ప్రజల ప్రాథమిక హక్కులు పౌరుల స్వేచ్ఛ స్వాతంత్రాలకు ఫెడరల్ స్ఫూర్తికి లౌకికత్వానికి హాని కలిగిస్తూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం క్రోనీ క్యాపిటల్ పెంచి పోషిస్తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు కుల మతాలకతీతంగా 26న కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే మహాధర్నాలో పాల్గొనాలని కోరారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ అత్యధిక ప్రజానీకం వ్యవసాయం జీవనాధారం వ్యవసాయదారుల, కార్మికుల ప్రయోజనాలకు భంగం కలిగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా గత సంవత్సర కాలంగా ఉద్యమాల కొనసాగించి ప్రభుత్వం ముందు ఉంచిన ఏ సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించలేదని అన్నారు. ఈ నేపథ్యంలోనే అత్యంత ముఖ్యమైన నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం రోజున దేశవ్యాప్తంగా 500 జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మహా ధర్నాలు నిర్వహించాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు కార్మికులు గ్రామీణ పట్టణ పేదలు మహిళలు అట్టడుగు వర్గాల ప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా కార్యదర్శి ఎం జార్జి, ఐ ఎల్ పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం, ఓపిడిఆర్ జిల్లా కార్యదర్శి, ప్రజాస్వామికవాదులు ఆవుల సుబ్రహ్మణ్యం, లింగా వెంకటేశ్వర్లు నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు మస్తాన్రావు, రచయిత పిన్నికి శ్రీనివాస్ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కరువది సుబ్బారావు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పేరం సత్యం, గిరిజన సంఘం నాయకులు డాక్టర్ శ్రీనివాసులుయాదవ సంఘం నాయకులు అప్పారావు, న్యాయవాది పరిటాల వెంకటేశ్వర్లు, తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్ఐ రమేష్ బాబు



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, నవంబర్ 19)

జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు మండలంలోని మంగళవారం స్థానిక ఆటో డ్రైవర్లకు ఎస్ఐ రమేష్ బాబు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతు ఆటోలలో అధిక మొత్తంలో ప్రయాణికులను తరలించకుండా నిబంధనలు పాటిస్తూ పరిమితంగా ప్రయాణికులను తరలించాలని ఆటో డ్రైవర్లకు సూచించారు. ఇక పాఠశాలల విద్యార్థులకు ఆటోలు నడిపేవారు జాగ్రత్త వహించాలన్నారు. ఆటోలలో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తే వారికి భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడంతో పాటు ఆటో సంబంధిత ధ్రువపత్రాలు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని ఎస్ఐ రమేష్ బాబు సూచించారు. ఈ కార్యక్రమలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆదురుపల్లి ముస్లిం సోదరులు



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, నవంబర్ 19)

మండలంలోని ఆదురుపల్లిలో సోమవారం భిక్షాటన చేస్తూ వచ్చి స్పృహ తప్పి పడిపోయిన వృద్ధురాలిని ముస్లిం సోదరులు దాహార్తిని తీర్చి,వివరాలు అడగగా తన ఊరు ఒంగల్లు అని చెప్పింది, కదలని స్థితిలో అక్కడే ఒకచోట కూర్చుండి పోయింది. ఒక దుప్పటిని ఇచ్చి అక్కడే పడుకోబెట్టారు. ఆహారం ఏమి తీసుకోకపోవడంతో పాలు మాత్రమే తీసుకుంటుంది. అయితే ఆమె ఆరోగ్య పరిస్థితి క్రమంగా విషమిస్తుండడంతో మంగళవారం ముస్లిం సోదరులందరూ కలిసి 108 వాహనానికి సమాచారం అందించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మానవత్వం చాటుకున్న ముస్లిం సోదరులను పలువురు అభినందించారు.

## ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, నవంబర్ 19)

మండలం లోని బస్టాండ్ ఆవరణంలో వాహనాలను క్రమ పద్ధతిలో ఉంచాలని ఎస్సై మల్లికార్జున సూచించారు. అదేవిధంగా బస్సులు బస్టాండ్ లోనే ఉంచాలని,రోడ్డుకు ఇరువైపుల ఉన్న దుకాణాల వల్ల ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని అటు వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సందర్భంగా బస్టాండ్లో పోలీస్ గస్తీ నిర్వహించారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ వెంకట ముని,సిబ్బంది హరి, సుబ్బు, చలపతి ఉన్నారు.

## లో ఓల్టేజ్ సమస్య పరిష్కారానికి కృషి



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, నవంబర్ 19)

కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, సమీపంలో ఇందిరా నగర్, పద్మావతి పురంలలో లో వోల్టెజ్ సమస్య పరిష్కారం కొరకు ఏఈ విజయ్ వెంకట్ చర్యలు చేపట్టారు. ఇందుకోసము ఇందిరానగర్ పంచాయతీ లోని నూతన సచివాలయం ముందు కొత్త ట్రాన్సార్మర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. స్థానికులు గుత్తి త్యాగరాజు ఏఈతో మాట్లాడుతూ నూతన విద్యుత్ లైన్ ఏర్పాట్లుపై,కొత్త ట్రాన్సఫర్మర్ విషయంపై వివరాలు తెలుసుకున్నారు. ప్రత్యేక విధ్యుత్ లైన్ ఏర్పాటు విధ్యుత్ స్థంబాలు నాటే కార్యక్రమం చేపట్టెందుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయడం పట్ల హర్షం ప్రకటించారు. మండలంలో పలుచోట్ల ఉన్నత అధికారులు సూచనలతో లో వోల్టెజ్ సమస్యలు పరిష్కారం కోసం యుద్ధ ప్రాతిపదికను చర్యలు చేపడుతున్నామని ఏఈ విజయ్ వెంకట్ అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ ఏ జనార్ధన్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ దళిత రైతు సంఘం నాయకులు గుంటగానిని పరామర్శించిన వైసీపీ కనిగిరి ఇన్చార్జి దద్దాల



(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, నవంబర్ 19)

కనిగిరి నియోజకవర్గం పెద్ద చెర్లోపల్లి మండలం బుడ్డారెడ్డి పల్లెలో ఆంధ్రప్రదేశ్ దళిత రైతు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుంటగాని పేతురు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న వైసిపి కనిగిరి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారు త్వరగా కోలుకొని దళిత బహుజనుల కోసం పోరాటం చేయాలని ఆకాం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిపల్లి జడ్పిటిసి ఓకే రెడ్డి, పిసేపల్లి మండల పార్టీ అధ్యక్షులు బొర్రారెడ్డి, ఎస్సీ సెల్ కటికల వెంకటరత్నం, చింతకుంపల్లి ఎంపీటీసీ భూమిరెడ్డి కొండారెడ్డి,పిసిపల్లి ఎంపీటీసీ చెరుకూరి ప్రసన్న భాస్కర్ , గుడిపాడిపల్లి ఎంపీటీసీ నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ గొబ్బెల్ల శ్రీను, సీనియర్ నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి,గుంట గాని రాంబాబు,మాజీ సర్పంచ్ చెరుకూరి దేవమ్మ,చెరుకూరి అనిల్, జాన్వెసలి, యేసు, ఇమ్మానియేలు, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరా గాంధీ 107వ జయంతి వేడుకలు





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 19)

ఇందిరా గాంధీ 107వ జయంతి వేడుకలు కనిగిరి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యులు దేవరపల్లి సుబ్బారెడ్డి, ఇందిరా గాంధీ చేసిన కార్యక్రమముల గురించి వివరించారు. ఇందిరాగాంధీ 17 బ్యాంకులను జాతీయకరణం చేశారు. గరీబీ హటావో కింద ఎస్సీ, ఎస్టీ నిరుపేదలైన బీసీ, మైనార్టీ అందరికీ 5 ఎకరాల పొలము మరియు ఇందిరమ్మ గృహములు ఇచ్చి పేదల అభ్యున్నతి కోసం కృషి చేసినారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు. హనుమంతునిపాడు మండల అధ్యక్షుడు బలసాని కోటేశ్వరావు, సిఎస్పురం మండల అధ్యక్షులు షేక్ హాజరత్, కనిగిరి టౌన్ ప్రెసిడెంట్ ఎస్కేయం పీరా, వెలిగండ్ల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నడవ అంకయ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ కార్యదర్శి, కనిగిరి నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు వేల్పుల రాజశేఖర్, కార్యకర్తలు, సీనియర్ నాయకులు, అభిమానులు పాల్గొని జయప్రదం చేశారు.

## కంభం చెరువును సందర్శించిన సబ్ కలెక్టర్



(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 19)

ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్ద చెరువుగా పేరుప్రఖ్యాతి గాంచిన కంభం చెరువుకి ఈ మధ్య అధికారులు బారులు తీస్తున్నారు అధికారుల వరుస రాకతో కంభం చెరువును పర్యాటక కేంద్రంగా చేస్తారని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా స్వరూప దేవి కంభం చెరువు దగ్గరికి కార్తీక వనభోజనాల సందర్భంగా కంభం చెరువుని సందర్శించినప్పుడు కంభం చెరువుకట్ట ప్రాంతం ఎంతో సుందరమయంగా ఉందని, ఈ ప్రాంతాన్ని తప్పకుండా పర్యాటక కేంద్రంగా చేసి తీరుతామని చెప్పడంతో ఈరోజు మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాద్ కంభం చెరువు ప్రాంతాన్ని పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చలు జరిపారు. చెరువు రోడ్డు మార్గం చెరువు కింద పంటపొలాలను పరిశీలించారు. అనంతరం కంభం చెరువును పర్యాటక కేంద్రంగా చేసేందుకు ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని సబ్ కలెక్టర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టూరిజం అధికారులు, ఇరిగేషన్ అధికారి శ్రీను నాయక్, కంభం తహసీల్దార్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# హైవే కేంద్రంగా అక్రమానికి అడ్డాగా మారిన డీజిల్ వ్యాపారాలు

## మామూళ్ల మత్తులో సంబంధిత శాఖ అధికారులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 19)

నెల్లూరు జిల్లా ఉలవపాడు మండల పరిధిలోని స్థానిక పోలీస్ స్టేషన్కి కూత వేటు దూరంలో నేషనల్ హైవే రోడ్డు ఉంది. అయితే అక్కడ నుండి వీరేపల్లి డాబా వరకు హైవే కి రెండు పక్కల పుట్ట గొడుగుల్లా అక్రమ డీజిల్ వ్యాపారంతో చిన్న చిన్న షెడ్లు ఏర్పాటు చేసుకొని ఎన్ హెచ్ 16 రోడ్డు మీద వెళ్లే పలు లారీల డ్రైవర్లు ఆయా అక్రమ డీజిల్ స్టాప్ పాయింట్ల వద్ద తమ వాహనాలను ఆపి డీజిల్ పాయింట్ల నిర్వాహకులతో ఒప్పందం కుదుర్చుకొని తక్కువ ధరకు బ్లాక్ మార్కెట్లోకి విక్రయిస్తుంటారని వీటివల్ల లారీ యజమానులు పలు కంపెనీల పెట్రోల్ బంక్ యజమానులు తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ అక్రమ డీజిల్ వ్యాపారానికి కొమ్ము కాస్తున్న పలు శాఖల అధికారులు వారు ఇచ్చేటటువంటి నజరానాకు అలవాటు పడి పలువురు అధికారులు వారి కి మద్దతు పలకడం వారికి సహకరించడం వల్ల హైవే కేంద్రంగా అక్రమ డీజిల్ వ్యాపారాలు చేస్తున్నారంటే ప్రభుత్వ అధికారుల సహకారం పుష్కలంగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే ఈ డీజిల్ అక్రమ వ్యాపారం చేసేటువంటి వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని గురించి జిల్లా స్థాయి అధికారులకు తెలియపరిచిన పట్టించుకోవడం లేదు.ఇప్పటికైనా నెల్లూరు జిల్లా కలెక్టర్ కాస్త దృష్టి సారించి డీజల్ అక్రమ వ్యాపారాలకు సహకరిస్తున్న పలు శాఖల అధికారులపై చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ఘనంగా డివిజన్ స్థాయి బంగారు బాల్యోత్సవాల పోటీలు





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 19)

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మార్కాపురం వేదికగా మార్కాపురం డివిజన్ పరిధిలోని బంగారు బాల్యం బాలోత్సవాలు లో భాగంగా వ్యాసరచన, వాక్చాతుర్యం, చిత్రకళ, డ్రాయింగ్, లోగో, నినాదాలు పోటీలలో విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా నిలిచారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప విద్యాధికారి సామ్యూల్ జాన్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు విధివిధానాలు వివరించారు. మొత్తం ఆరు విభాగాలలో పోటీలు నిర్వహించారు. ఒక్కొక్క విభాగం నుంచి ముగ్గురిని విజేతలుగా ప్రకటించారు. వాక్చాతుర్యం (ఎలక్యూషన్) నుంచి వైవిటి చంద్రిక, బాలికల ఉన్నత పాఠశాల మార్కాపురం ప్రథమ బహుమతి కె శ్రీనివాసులు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మార్కాపురం ద్వితీయ బహుమతి, వి జోషిత జిల్లా పరిషత్ పాఠశాల పెద్దారవీడు తృతీయ బహుమతి గెలుపొందారు. వ్యాసరచన పోటీలలో ఎస్‌కెవి మోహన్ జిహెచ్‌యస్ పొదిలి ప్రథమ బహుమతి, ఎస్‌కె సుల్తానా బేగం, జిజేసి తురిమెళ్ళ ద్వితీయ బహుమతి, కె రామ్ చరణ్ తేజ ఎపిమోడల్ స్కూల్ రాచర్ల తృతీయ బహుమతి గెలుపొందారు. చిత్రకళ పోటీలో కె జాన్ డేవిడ్ సెంటెన్సెస్ స్కూల్ మొదటి బహుమతి, బి శృతి కేజీబీవీ పుల్లలచెరువు ద్వితీయ బహుమతి, జి ప్రవీణ్ కుమార్ జడ్.పి.హెచ్.స్ అమ్మవరం తృతీయ బహుమతి గెలుపొందారు. డ్రాయింగ్ పోటీలో యు ఓబులమ్మ గవర్నమెంట్ హై స్కూల్ కంభం ప్రదమ బహుమతి, కె సులోచన ఆల్ఫా స్కూల్ పొదిలి ద్వితీయ బహుమతి, ఎస్ పల్లవి చైతన్య హై స్కూల్, ఎర్రగొండపాలెం తృతీయ బహుమతి గెలుపొందారు. లోగో పోటీలో శ్రీ అంకిత ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ రాచర్ల ప్రదమ బహుమతి, బి నాగమణి కేజీబీవీ పుల్లలచెరువు ద్వితీయ బహుమతి, జె మధురిమ జెడ్ పి హెచ్ ఎస్ బాలికల మార్కాపురం తృతీయ బహుమతి గెలుపొందారు. నినాదాల పోటీ షేక్ ఆయేషా జడ్.పి.హెచ్.ఎస్ బాలికలు, కనిగిరి ప్రథమ బహుమతి, ఎం మమత జడ్.పి.హెచ్.ఎస్ బొమ్మలాపురం ద్వితీయ బహుమతి, ఎస్ నందిని జడ్.పి.హెచ్.స్ చిన్న ఉప్పలపాడు తృతీయ బహుమతి గెలుపొందారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు రాందాస్ నాయక్.టి.శ్రీనివాసులు. ఏ శ్యామ్ సుధాకర్, ఎన్ వెంకటేశ్వర్లు, కె గౌతం బాబు, ఒద్దుల రవి శేఖర్‌రెడ్డి, షేక్ అమిర్ భాష, షేక్ మునీర్ భాష, ఆర్ శ్రీ రంగాచారి, ఎస్ భాస్కర్‌రెడ్డి, ఏ ప్రభాకర్‌రెడ్డి, ఓ. వెంకట వీరారెడ్డి, జి. లక్ష్మి రమేష్ బాబు, బి రత్నరాజు, వి సక్రు నాయక్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 19)

కొడవలూరు మండలం గిరిజన సంక్షేమ హాస్టల్లో వాంతులు,విరోచనాలతో అస్వస్థకు గురైన 26 మంది విద్యార్థులను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, డిఎంహెచ్‌ఓ పెంచలయ్య పరామర్శించారు. వివరాల్లోకి వెళితే చంద్రశేఖరపురం గురుకుల పాఠశాల విద్యార్థులు అస్వస్థకు గురయ్యారులోని విద్యార్థులు అందరూ భోజనం చేశారు విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు దీంతో వారికి పాఠశాలలో చికిత్స అందిస్తున్నారు విద్యార్థులు ఆరోగ్యం నిలకడగా ఉందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు ఆరోగ్యం నిలకడ అయిన తర్వాత విద్యార్థులను డిస్చార్జ్ చేస్తామని తెలిపారు. మరోవైపు విద్యార్థులు అస్వస్థకు గురైన కారణాలను విద్యాశాఖ అధికారి విచారిస్తున్నారు. పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు వండిన అన్నం కూరలు తాగునీరులు పరిశీలించారు శాంపిల్స్ తీసుకొని అనంతరం ల్యాబ్ కు తరలించారు ఫుట్ పాయిజన్ అయినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు, పాఠశాల ఆవరణాలు శుభ్రంగా లేక పోవడం పై పాఠశాల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కడవలూరు మండలం గిరిజన సంక్షేమ హాస్టల్లో బాలికలు అస్వస్థకు గురవ్వడం జరిగింది. దీనికి గల కారణాలు తెలుసుకునే ప్రక్రియలో నేను, కలక్టర్, డిఎంహేఓ , సిబ్బంది ఉన్నామన్నారు. ప్రస్తుతానికి ఇక్కడే ఆసుపత్రిలో సెలైన్ బాటిల్స్ సరిపడా మెడిసిన్ తో ట్రీట్మెంట్ చేస్తున్నామన్నారు. ఫుడ్ పాయిజన్ అని డాక్టర్స్ నిర్ధారణ చేసారు. అయితే దానికి గల కారణాలు పిల్లలను అడగడం చెరిగింది . అయితే వాళ్ళు చెప్పిన దాన్నిబట్టి... హాస్టల్‌లో ఫుడ్, నీరు సర్రిగా లేవని చెప్పారు. వాటి ఒక్కా శాంపిల్స్ ను సేకరించి ల్యాబ్ కు పంపడం జరిగింది. 24 గంటలలోపే ఈ సమస్యకు గల కారణాలు కనుకొని వెంటనే పరిష్కారం చూపెడతామని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు.

## రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది

### వ్యవసాయ, ఉద్యానవన అధికారులు బి తిరుమల జ్యోతి, బి జ్యోతి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 19)

మండల కేంద్రమైన ఉలవపాడు -3 రైతు సేవా కేంద్రంలో మంగళవారం వ్యవసాయ అధికారిని బి. తిరుమల జ్యోతి ఆధ్వర్యంలో పొలం పిలుస్తున్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మినుము పంట మీద అవగాహన కల్పించడం జరిగింది. మరియు నారుమల్లు మీద రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. విత్తన శుద్ధి విత్తనం మోతాదు నారుమడి తయారీ మీద రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా ఉద్యాన శాఖ అధికారి బి. జ్యోతి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఆమె మాట్లాడుతూ మామిడి హెూటల్లో నవంబర్ నెలలో తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. రైతులు 30శాతం పూత వచ్చిన తర్వాత స్పైనో సాడ్ 0.3జి/లీటరు, వెట్టబుల్ సల్ఫర్ 2జి/లీటర్ నీటికి పిచికారి చేయాలి. గత సంవత్సరం నల్ల తామర ఉధృతి కనిపించినందున తెలుపు, బ్లూ జిగురు అట్టలు ఎకరానికి 10 చొప్పున ఉంచాలని చెప్పారు. పొటాషియం నైట్రేట్ ను కూడా ఈ సమయంలో పూత కొరకు మరియు చెట్టు వ్యాధి నిరోధకత శక్తి వచ్చేందుకు పిచికారిచేయాలనిసూచించారు. కూరగాయల పందిరి ప్రోత్సాహకంగా రాళ్ల పందిర్లు వేసుకోవడానికి ఒక లక్ష రూపాయలు ఎకరానికి రాయితీ ఉంది అని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బి. తిరుమలజ్యోతి, హార్ట్ కల్చర్ ఆఫీసర్ బి జ్యోతి, రైతులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ అవేర్‌నెస్ పై అవగాహన

### పోలీస్ కార్యనిర్వాహక శాఖ సిబ్బందికి సలహాలు సూచనలు అందించిన జిల్లా సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 19)

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ప్రస్తుత రోజుల్లో ప్రధానంగా జరుగుతున్న సైబర్ ఫ్రాడ్స్‌లో భాగంగా వివిధ అంశాల గురించి టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా నుండి ఫోన్ చేస్తున్నామంటూ మీ సేవలు నిలిపి వేస్తున్నామంటూ ఫోన్ చేయటం, డిజిటల్ అరెస్ట్ అనగా పోలీస్ ఆఫీసర్స్, సిబిఐ, వివిధ ఉన్నత అధికారులు అంటూ ఫోన్ చేసి డబ్బులు వసూలు చేయడం, మీ కుటుంబ సభ్యులు వివిధ కేసుల్లో అరెస్టు అవుతున్నారు అని చెప్పి వారి ద్వారా డబ్బులు వసూలు చేయడం జరుగుతుందన్నారు. స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెడితే 90% రిటర్న్స్ అధికంగా వస్తాయని మోసగించటం నకిలీ వెబ్సైట్లను పంపించడం, టాస్క్ మోసాలు అనగా లైక్లు, షేర్లు, కామెంట్లు చేస్తే మీకు డబ్బులు పంపుతామంటూ మభ్యపెట్టడం జరుగుతుందన్నారు. పార్సిల్ మోసాలు అంటూ వివిధ రకాలైన ఆకర్షణీయంగా బహుమతులను పంపుతూ ఉచితంగానే అంటూ కాకపోతే ట్రాన్స్ పోర్ట్ చార్జీలు చెల్లించాలని అంటూ ఫోన్లు చేయడం జరుగుతుందన్నారు. క్రెడిట్ కార్డులు డెబిట్ కార్డులు తక్కువ ఇంట్రెస్ట్ కి ఇప్పిస్తామంటూ నాన్ ఎగ్జిక్యూటివ్ లు ఫోన్ చేసి లింకులు క్లిక్ చేయమని చెప్పడం చేస్తున్నారన్నారు. ఫేక్ ఎస్ఎంఎస్ అనగా వేరే వారికి డబ్బులు పంపబోయి మీకు వచ్చాయంటూ ఒకసారి మీ ఓటీపీ చెప్పండి అంటూ అడగటం , ఇన్కమ్ టాక్స్ రిటర్న్స్ ను ఎక్కువగా తెప్పిస్తామంటూ ఫోన్లు చేసి వివిధ లింకులను వెబ్సైట్లను పంపించి మోసం చేయటం, వివిధ బ్యాంకుల నుండి ఫోన్లు చేసి మీ కేవైసీ పెండింగ్లో ఉంది వెంటనే చేపించుకోండి అంటూ లేకపోతే మీ ఖాతాలను నిలిపి వేస్తామంటూ లింకులు పంపటం , ఏపీకే ఫైల్స్ అనగా వివిధ రకాలైన గుర్తింపు లేని యాప్ ను మీ ఫోన్ లో ఇన్స్టాల్ చేసుకుంటే జరిగేటటువంటి పరిణామాల గురించి, పార్ట్ టైం జాబ్స్ అంటూ కమిషన్ ఇస్తామంటూ మీ యొక్క వివరాలు అడిగి తీసుకోవటం, ప్రతిరోజు జరుగుతున్న యాక్సిడెంట్లు గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన నియమాలు, ఇన్సూరెన్సు చేపించుకోవడం ,హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్ మొదలగు అంశాలపై ప్రకాశం జిల్లా సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణ అవేర్‌నెస్ కల్పించారు. పై రకమైన నేరాలలో తగు జాగ్రత్తలు తీసుకొని వాటి బారిన పడకుండా ఉండేలా , ఒకవేళ సైబర్ క్రైమ్‌లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపడం ద్వారా కొంతమేర నష్టపోయిన డబ్బును తిరిగి పొందచ్చని పోలీస్ కార్యనిర్వాహక శాఖ సిబ్బందికి తెలిపారు.



## ఎస్సీ, ఎస్టీ కేసుల్లో రిలీఫ్, ఉద్యోగాలు ఇవ్వాలి

### బాపట్ల జిల్లా కలెక్టర్‌కి దళిత నేత నీలం నాగేంద్రం విజ్ఞప్తి



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 19)

బాపట్ల జిల్లాలో ఎస్సీ,ఎస్టీ హత్య కేసుల్లో రిలీఫ్, ఉద్యోగాలు మంజూరు చేయాలని బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళిని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర విజ్ఞప్తి చేసారు. మంగళవారం బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి ఎస్సీ,ఎస్టీ హత్య, అత్యాచారం కేసుల్లో ఉద్యోగాలు మంజూరు ఆలస్యం అవుతుందాన్నారు. చీరాల మండలం ఈపూరుపాలెం లో దోనెంపూడి బెన్ని అను దళిత యువకుడు హత్యకు గురై రెండు సంవత్సరాలు అయినా అతని భార్య కు ఇంతవరకు ఉద్యోగం ఇవ్వలేదన్నారు.అలాగే బాపట్ల మండలంలో బోడపాటి అను దళిత మహిళ హత్యకు గురైతే ఆమె కూతురు ఝాన్సీరాణికి కూడా ఉద్యోగం ఇవ్వలేదన్నారు. ఈరెండు కేసుల్లో చీరాల, బాపట్ల ఎంఆర్‌వోలు రిపోర్ట్ పంపని కారణంగా దోనెంపూడి పూడి బెన్ని భార్యకు ఉద్యోగం ఇవ్వలేదన్నారు. అలాగే బోడపాటి భారతి హత్య కేసులో కూతురు ఝాన్సీ రాణి కి కూడా రెండేళ్లుగా ఉద్యోగం ఇవ్వలేదన్నారు. అలాగే కర్లపాలెం మండలం కర్లపాలెం లో చెల్లా పిచ్చయ్య ఎస్టీ యానాది కులస్తుడు హత్యకు గురై 9 నెలలు అయినా కర్లపాలెం ఎంఆర్వో రిపోర్ట్ ఇవ్వని కారణంగా రిలీఫ్ ఫైల్ కూడా కలెక్టరెట్ లో కదల్లేదన్నారు. ఇటీవల జిల్లాకి మంజూరు అయిన 26 లక్షల రిలీఫ్ ఫండ్ ను హత్య , ఎస్సీ, ఎస్టీ పెన్షన్ లకు మంజూరు చేయాలని నీలం నాగేంద్రం కలెక్టర్‌ను కోరారు. వెంటనే కలెక్టర్ జిల్లా అధికారి గంగాధర్ గౌడ్ ను పిలిపించారు. దోనెంపుడి బెన్ని భార్య , బోడపాటి భారతిలకు ఒక్కొక్కరికి 4 లక్షల 12 వేల 500 రూపాయలు పెండింగ్ రిలీఫ్ మంజూరు చేయాలని ఆదేశించారు. అలాగే హత్య కేసుల్లో ఎస్సీ,ఎస్టీ పెన్షన్ లు మంజూరుకి ఫైల్ పెట్టాలన్నారు. జిల్లాలో ఎంఆర్వోల నుండి ఎస్సీ,ఎస్టీ కేసుల్లో పెండింగ్ రిపోర్ట్ తెప్పించి రిలీఫ్ ఫైల్స్ క్లియర్ చేయాలని వీఆర్వో గంగాధర్ గౌడ్‌ను కలెక్టర్ అదేశించారు. కలెక్టర్ ను కలిసిన వారిలో గిరిజన నాయకుడు గంటా సుబ్బారావు, మాలమహానాడు జిల్లా కార్యదర్శి కాకుమాను రవి, తదితరులు ఉన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు

### ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకొని ఆమె అడుగు జాడల్లో నడవాలి

### జిల్లా కన్వీనర్ సన్నీ

(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, నవంబర్ 19)

వీరనారి స్వతంత్ర సమరయోధులు ఝాన్సీ లక్ష్మీబాయి వేడుకలు టిఎంఆర్ కళాశాలలో నాయుడుపేట ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా కన్వీనర్ సన్నీ పాల్గొన్నారు. ముందుగా ఝాన్సీ రాణి చిత్రపటానికి పూలమాల వేసే నివాళులర్పించారు జిల్లా కన్వీనర్ సన్నీ గారు మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయి అసలు పేరు మణికర్ణిక అన్ని వివాహం తర్వాత ఝాన్సీ లక్ష్మీబాయిగా పేరు వచ్చిందని ధైర్య సాహసాలతో బ్రిటిష్ వారిని ఎదిరించి వీర మరణం పొందిన మహిళ ఝాన్సీ లక్ష్మీబాయి అని కొనియాడారు ఇలాంటి అమరవీరులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని వాళ్ల అడుగుజాడల్లో నడవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తడుకు చందు, జిల్లా ఎస్ ఎఫ్ డీ కన్వీనర్ హరి నారాయణ,నగర కార్యదర్శి వినయ్, అఖిల్ ,సాయి ,కిషోర్, టిఎమ్ఆర్ కాలేజ్ విద్యార్థినిలు, ఏబీవీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బైకును ఢీ కొట్టిన లారీ భార్యా భర్తలకు తీవ్ర గాయాలు

### ఎస్ఐ కె అంకమ్మ





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 19)

మండలంలోని మన్నెటికోట జంక్షన్ వద్ద లారీ మోటార్ సైకిల్‌ని ఢీకొట్టిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంలో ఉత్తరప్రదేశ్ నుంచి చెన్నైకు వెళుతున్న ఉల్లగడ్డలోడు గల లారీ ఉలవపాడు మండలంలోని మన్నేటికోట జంక్షన్ వద్దకు వచ్చేసరికి అక్కడ మలుపు తిరుగుతున్న మోటార్ సైకిల్‌ను ఢీ కొట్టింది. మోటార్ సైకిల్ నడుపుతున్న వ్యక్తి కందుకూరు మండలం కంద్రా వారి పాలెం గ్రామానికి చెందిన దామచర్ల తిరుపతయ్య అతని భార్య దామచర్ల జ్యోతి అనువారు రోడ్డుపై పడిపోయినట్లు వారి ఇరువురికి తలకు తీవ్ర గాయాలు కావడంతో విషయం తెలుసుకున్న ఉలవపాడు పోలీసు వారు వెంటనే బయలుదేరి రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశం వద్దకు వెళ్లి రోడ్డుపై రక్తగాయాలతో పడి ఉన్న వారు ఇరువురిని 108 అంబులెన్స్ ద్వారా ఒంగోలు రిమ్స్ ఆసుపత్రికి తరలించడమైనది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఉలవపాడు ఎస్ఐ కె అంకమ్మ తెలిపారు.

## మహిళల పై అఘాయిత్యాలకు పాల్పడితే ఊచలు లెక్కపెట్టక తప్పదు

### విశాఖ గ్యాంగ్ రేప్ ఘటనలో ఫిర్యాదు వచ్చిన గంటలోనే నిందితులను అరెస్ట్ చేశాం

### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 19)

మహిళల పై అఘాయిత్యాలకు పాల్పడితే ఊచలు లెక్కపెట్టక తప్పదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, విశాఖ జిల్లా ఇంచార్జ్ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం విశాఖలో యువతిపై జరిగిన గ్యాంగ్ రేప్ ఘటనపై మంత్రి విశాఖ కమిషనర్ ఆఫ్ పోలీస్‌తో మాట్లాడి ఘటనకు సంబందించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీకి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఫిర్యాదు వచ్చిన గంటలోనే నిందితులను అరెస్ట్ చేశాం. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే ఊచలు లెక్క పెట్టక తప్పదు. కూటమి ప్రభుత్వం నేరాలకు పాల్పడేవారిపై ఉక్కుపాదం మోపుతుంది. యువత అప్రమత్తంగా ఉంటూ చదువు, ఉద్యోగాలపై దృష్టి పెట్టాలని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన సిఐ సుబ్బారావు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, నవంబర్ 19)

పట్టణంలో స్థానిక జవహర్ కాలనీలోని సాధన డిగ్రీ కళాశాలలో మంగళవారం ఉదయం సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సుబ్బారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు సూచనలు చేశారు. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బారావు మాట్లాడుతూ కొందరు కేటుగాళ్లు దొంగ వెబ్సైట్లు ప్రారంభించి ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్ గ్రూపులలో లింకులను ఓపెన్ చేసి నేరాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.ఇటీవల కాలంలో ఈ సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రధానంగా వివిధ ఉద్యోగాలు చేసే వారు విద్యార్థులు ఈ సైబర్ నేరాలకు గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై సైదుబాబు, టూ టౌన్ ఎస్ఐ డాక్టర్ ఎం.రాజమోహన్ రావు, సాధన కాలేజ్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ఉరుసు గంధ మహోత్సవంలో యువ నేత కందుల విగ్నేష్‌రెడ్డి







(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 19)
మండలంలోని మాదిరెడ్డిపాలెంలో మంగళవారం రాత్రి నిర్వహించిన నాసరయ్య స్వామి వారి ఉరుసు గంధ మోహత్సవ వేడుకల్లో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి స్థానిక టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన ప్రభ వద్దకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విగ్నేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానన్నారు. తన తండ్రిని అఖండ మెజార్టీతో గెలిపించి ఎమ్మెల్యేను చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా కందుల కుటుంబం ఉందని గుర్తుంచుకోవాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని, తన తండ్రి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి బాటలోనే తాను కూడా నడుస్తానని పదేళ్ళపాటు ఎమ్మెల్యేగా ఉండేందుకు ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మీగడ ఓబుల్‌రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు పోపూరి నరేష్‌బాబు, కాటూరి హనుమంతరావు, కాలేషా, ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలవల్లో చెత్త వేయరాదు
## ఈవో అరవిందరెడ్డి




(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 19)
పామూరు పట్టణం నందు మంగళవారం పాత స్టేట్ బ్యాంకు రోడ్డు కాలువలో చెత్తాచెదారం పేర్కొని పోయిందని ఈవో అరవింద్ రెడ్డికి టిడిపి పట్టణ అధ్యక్షులు కాజా రహమతుల్లా తెలియజేశారు . వెంటనే స్పందించిన ఈవో అరవింద రెడ్డి సమస్య ఉన్న ప్రాంతానికి చేరుకొని సమస్యను పరిష్కరించే విధంగా చూడాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఉప్పలపాటి హరిబాబు, టిడిపి యువ నాయకులు పంచాయతీ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## దిగ్విజయంగా కొనసాగుతున్న అయ్యప్ప స్వామి రథయాత్ర




(షణ్ముఖ వెలుగు, అద్దంకి, నవంబర్ 19)
విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సారధ్యంలో సంతమాగులూరు మండలం కుందుర్రు గ్రామం నుండి శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధానం వరకు చేపట్టిన మహా పాదయాత్ర తమిళనాడులోని గుమ్మడిపూంది గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా మంత్రి తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ అక్కడకు చేరుకొని శ్రీ అయ్యప్ప స్వామి రథం వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం మహా పాదయాత్రలో పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ షేక్ అబ్దుల్ ఖాదర్ కుటుంబ సభ్యులకు అండగా జనసేన కనపర్తి మనోజ్ కుమార్



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, నవంబర్ 19)
కొండపి నియోజకవర్గంలో పొన్నలూరు మండలంలో కోటపాడు గ్రామ సర్వే నెంబర్ 337-2 లో 4.99 సెంట్లు భూమిని ప్రభుత్వం మిలటరీ కోట కింద అబ్దుల్ ఖాదర్‌కి ప్రభుత్వం తేదీ 27-09-1969లో డి పట్టా మంజూరు చేసి ఉన్నారు. అప్పటి నుండి ఆర్మీ జవాన్ కుటుంబ సభ్యులు వ్యవసాయం చేసుకుంటూ ఉన్నారు. కోటపాడు గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 337-2 లో ఎ 2.49 సెంట్లు భూమిని సంఘన కోటేశ్వరరావు పేరు మీద ఆన్లైన్ చేసి ఉంది. ఈ విషయం మీద ఆర్మీ జవాన్ షేక్ అబ్దుల్ ఖాదర్ కుటుంబ సభ్యులు ఈరోజు విచారణకు పొన్నలూరు ఎమ్మార్వోని కలిసారు. ఆర్మీ జవాన్ కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేంతవరకు జనసేన పార్టీ అండగా ఉంటుందని, కొండపి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ తెలిపారు.

## ఆలయాల సిబ్బందికి యూనిఫామ్ అందించిన కార్య నిర్వాహణ అధికారి గిరిరాజు నరసింహ బాబు




(షణ్ముఖ వెలుగు,పామూరు,నవంబర్19)
పామూరు పట్టణం నందు వెలసి ఉన్న పురాతన చారిత్రాత్మ ఆలయం శ్రీ మదన వేణుగోపాలస్వామి, శ్రీ వల్లి సమేత భుజంగేశ్వర స్వామి ఆలయాల సిబ్బందికి ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున యూనిఫామ్ అందించిన కార్యనిర్వహణ అధికారి గిరిరాజు నరసింహ బాబు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వీధి విక్రయదారులకు స్వానిధి ద్వారా స్వాభిమానం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 19)
ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని వీధి విక్రయదారుల ప్రయోజనం కోసం "స్వానిధి భీ - స్వాభిమాన్ భీ" పఖ్వా పక్షోత్సవాలు తేది 18 నవంబర్ నుండి 2డిసెంబర్ వరకు నిర్వహించబడుచుండగా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ తేళ్ల రవికుమార్ గారు పాల్గొని మాట్లాడుతూ వీధి విక్రయదారుల సమగ్రభివృద్ధికి స్వాభిమానంతో కూడిన స్వానిధి పొందాలంటే వారికోసం అమలు చేస్తున్న ఎనిమిది స్కీములలో వారు తప్పకుండా నమోదుకావాలని, వాటి ద్వారా వ్యాపారాలకు, కుటుంబానికి సెక్యూరిటీ ఉంటుందని, తెలియజేశారు, డిజిటల్ ట్రాన్సాక్షన్స్, క్యూఆర్ కోడ్ స్కానర్ల వలన ఉపయోగాలు, డిజిటల్ ట్రాన్సాక్షన్ వలన వారికి ఇంట్రెస్ట్ సబ్సిడీ వస్తుందని తెలియజేశారు. ప్రధానంగా సోషల్ సెక్యూరిటీ స్కీంల ద్వారా పిఎం సురక్ష బీమా యోజన, పి.యం జీవనజ్యోతి బీమా యోజన, పీ.ఎం. జనదన్ యోజన, వన్ నేషన్ వన్ రేషన్ కార్డ్, పి.యం జన సురక్ష యోజన,భవన నిర్మాణ కార్మికుల ఇన్సూరెన్స్, పి.యం మాతృ వందన యోజన, ఆయుష్ మాన్ భారత్, పీఎంజేజేబీవై మొదలగు వాటి గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ల. రవి కుమార్‌తో పాటు టీఈ బీవీ ఫణి కుమారి,టీఈ ఎన్.జయ కుమార్, టీఈ కె.రాణి, టీఈ డీ.సంతోష్ కుమార్, ఒంగోలు సిటీ మిషన్ మేనేజర్ జి.కల్పన, ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ ఆర్గనైజర్‌లు, రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు. రూడ్ సెట్, కెనరా బ్యాంక్ నుంచి అధికారులు పాల్గొని వివిధ స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, ఆర్థిక అక్షరాశ్యత గురించి వివరించారు.

## ప్రతి ఇంటిలో మరుగుదొడ్లు ఉండేలా ప్రతిజ్ఞ తీసుకోవాలి
### ప్రజలకు సూచించిన జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 19)
మరుగుదొడ్లను వినియోగించుకోవడం గ్రామీణ ప్రజల గౌరవాన్ని కాపాడటమే కాకుండా ఆరోగ్యపరంగా పెనుమార్పులకు కారణమవుతుందని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ పేర్కొన్నారు. ప్రపంచ టాయిలెట్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా త్రాగునీరు, పారిశుధ్య మిషన్ జిల్లా స్థాయి సభ్యుల సమావేశం నిర్వహించారు. ముందుగా ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఇ వెంకట రమణ కార్యక్రమ ఉద్దేశం గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో, ప్రతి గ్రామంలో మరుగుదొడ్లు ఉండేవిధంగా ప్రజలందరూ ప్రతిజ్ఞ తీసుకోవాలన్నారు. మరుగుదొడ్లను వినియోగించుకోవడం గ్రామీణ ప్రజల గౌరవాన్ని ముఖ్యంగా మహిళల గౌరవాన్ని కాపాడటమే గాక, ఆరోగ్యపరంగా వారి జీవితాల్లో పెనుమార్పులకు కారణమవుతుందన్నారు. పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్‌కు మరుగుదొడ్ల వినియోగం పునాది లాంటిదన్నారు. ఆరోగ్యంగా బాగుండాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో కలగాలన్నారు. జిల్లాలో బహిరంగ బహిర్భూమికి ఎవరూ వెళ్లకూడదనే లక్ష్యంతో ఉండాలన్నారు. వ్యక్తిగత , సామాజిక మరుగుదొడ్ల వినియోగంపై డిసెంబర్ 10వ తేదీ వరకు జిల్లాలో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇప్పటికే నిర్మించి వినియోగంలో లేని వాటిని గుర్తించి, మరమ్మత్తులు చేసి, ఉపయోగించుకునే విధంగా ప్రజలను చైతన్యపరచాలన్నారు. అదేవిధంగా సామాజిక మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకుని, అందంగా రంగులతో అలంకరించి సక్రమంగా నిర్వహిస్తున్న పంచాయతీలను గుర్తించి ఉత్తమ పురస్కారాలు అందజేస్తామన్నారు. వ్యక్తిగత స్థాయిలో కూడా పురస్కారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా నూతనంగా మంజూరైన కొందరికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మరుగుదొడ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో డిపిఓ శ్రీధర్ రెడ్డి, డిఇఓ బాలాజీ రావు, జెడ్పి సిఇఓ మోహన్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ఉమామహేశ్వరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉదయగిరి ఉప ఖజానా కార్యాలయంపై ఏసీబీ దాడులు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 19)
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి ఉపక జన కార్యాలయంపై ఏసీబీ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు . వివరాల్లోకి వెళితే వరికుంటపాడు మండలం తూర్పు బోయల పాఠశాల టీచర్ వెంగయ్య ఉపాధ్యాయుడికి సంబంధించి బిల్లులు చేయకుండా కాలయాపన చేస్తుండడంతో ఆ ఉపాధ్యాయుడు ఆశ్రయించాడు. దీంతో ఆ ఉపాధ్యాయుడి నుంచి 40 వేలు సంబంధిత సూపర్డెంట్ మమత తీసుకోవడంతో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

## బీసీ కాలనీలో టీడీపీ సభ్యత్వం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 19)
మార్కాపురం నియోజకవర్గం ఎమెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు కాటూరివారిపాలెం గ్రామంలోనీ బీసీ కాలనీలో పొదిలి మండలం తెలుగు యువత అధ్యక్షుడు పోపూరి నరేష్ బాబు ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత పోక శ్రీను, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు పాల్గొని తెలుగదేశం పార్టీ సభ్యత్వం కార్డ్స్ చేశారు.

## మడతల సుబ్బారెడ్డికి పలువురి నివాళి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 19)
కనిగిరి మండలం జమ్మలమడక పంచాయతీ యలమవారిపల్లి గ్రామంలో మడతల సుబ్బారెడ్డి పార్ధోదేహానికి జడ్పీటిసి మడతల కస్తూరిరెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మడతల నాగిరెడ్డి, మడతల గురువారెడ్డి, మడతల నాగిరెడ్డి, మడతల వెంకటేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 20వ సీ-విజిల్ ఎక్సర్‌సైజ్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 19)
ఈ నెల 20వ తేదీ ఉదయం 6గంటలు నుండి 21వ తేదీ సాయంత్రం 6 గంటలు వరకు న్యావి, కోస్టు గార్డ్, మేరైన్ , సివిల్ పోలీస్ ల ఆధ్వర్యంలో జరిగే సీవిజిల్ ఎక్సర్‌సైజ్ కార్యక్రమంలో సుమారు 45 మంది పోలీస్ సిబ్బంది పాల్గొంటున్నారు. ఈ బందోబస్త్‌లో పాల్గొనే సిబ్బందికి లిశ్రీహరికోట మేట్రిక్న్ సీఐ మాలకొండయ్య , సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ , శ్రీహరికోట పీఎస్ వద్ద వారియొక్క విధులు గురించి బ్రీఫ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీహరికోట ఎస్ఐ శ్రీకాంత్, మెరైన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## టిటిడి బోర్డు సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 19)
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏర్పడిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి తొలి సమావేశం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో అట్టహాసంగా జరిగింది. టిటిడి ఛైర్మన్ బి.ఆర్ . నాయుడు ఆధ్వర్యంలో జరిగిన పాలకమండలి సమావేశంలో కోవూరు ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో చేపట్టనున్న వివిధ సంస్కరణలపై చర్చించారు. భక్తుల సౌకర్యాలపై మాట్లాడారు.

## ప్రమాణ స్వీకారణ మహోత్సవానికి సీఎంను ఆహ్వానించిన పోలంరెడ్డి దినేష్‌రెడ్డి




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 19)
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కుమారుడు దినేష్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , తనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఇచ్చినందుకు పోలంరెడ్డి దినేష్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు .పోలం రెడ్డి దినేష్ రెడ్డి ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే పోలం రెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఉన్నారు అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు పోలం రెడ్డి దినేష్ రెడ్డి ఆశీర్వదించారు. అంకితభావంతో పనిచేసి ప్రజలకు ఉపయోగ పడేలా పదవిలో కొనసాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు.

## నాదేండ్ల వారి వివాహ రిసెప్షన్‌కు హాజరైన చేజర్ల



(షణ్ముఖ వెలుగు, హైదరాబాద్, నవంబర్ 19)
హైదరబాద్‌లో మంగళవారం జరిగిన తెలుగు కమ్యూనిటీ పారామెడిక్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నాదెండ్ల కిషోర్ కుమార్ ద్వితీయ కుమారుడి వివాహ రిసెప్షన్‌కు హాజరై వధూవరులు మనేష్, రుచితలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.